


# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 27-10-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 183 రూ॥ 6.00










# మిల్లర్ల ఆవేదన..

# అధికారుల అరాచకం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## అవినీతి కోరల్లో కష్టం మిల్లింగ్ వ్యవస్థ?

- సన్న బియ్యం స్కామ్
- లంచాల గొలుసుకట్టు
- తెలంగాణ పౌరసరఫరాల శాఖలో వ్యవస్థీకృత లోపాలు
- మిల్లర్ల ఆవేదన:అధికారుల అరాచకం
- ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల గండి
- నిజాయితీ గల మిల్లర్లు, అధికారుల ఒంటరి పోరాటం
- వ్యవస్థీకృత నేరంగా మారిన వేధింపులు
- లంచాల 'నెట్టు' కట్టిన పౌరసరఫరాల శాఖ
- సాంకేతిక సంస్కరణలే ఏకైక మార్గం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ పౌరసరఫరాల శాఖలో నెలకొన్న క్షేత్రస్థాయి అవినీతి, వేధింపులు మరియు తద్వారా నిజాయితీ గల వ్యాపారులు బలవుతున్నారు. రాష్ట్రంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) మరి యు ధాన్యం సేకరణ ప్రక్రియ చుట్టూ జరుగుతున్న అవినీతి వ్యవహారాలు నిరంతరం వార్తల్లో నిలుస్తున్నాయి. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక రైస్ మిల్లర్ భార్య ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం, ఈ వ్యవస్థలో ఉన్న దారుణమైన ఒత్తిళ్లను మరియు అధికారుల వేధింపులను నిరూపిస్తోంది. జిల్లా స్థాయి పౌరసరఫరా అధికారుల (డీఎస్ఓ, డీఎం,విజిలెన్స్ సిబ్బంది) అవినీతి నెట్‌వర్క్ ఎంత బలంగా వున్నదంటే, మంత్రులు, కమిషనర్ స్థాయిలో తీసుకున్న నిర్ణయాలను కూడా వీరు తుంగలో తొక్కుతున్నారు. అంతేకాదు కోర్టు ఆదేశాలను కూడా బేఖాతర్ చేసే స్థాయికి వీరు చేరుకున్నారంటే, పౌరసరఫరాల శాఖలో జరుగుతున్న అవినీతి ఎంత బలీయంగా నాటుకుపోయిందో అర్థంకాకమాన దు. పౌరసరఫరాల శాఖలో ధాన్యం కేటాయింపుల నుండి మిల్లింగ్ పూర్తయ్యే వరకు అధికారుల మామూళ్ల దందా ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లా నడుస్తోంది. మిల్లుల కు ధాన్యం కేటాయించినందుకు గాను ప్రతి బస్తాకు రూ. 2 నుండి రూ. 3 వరకు కొందరు జిల్లా అధికారులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సన్న రకం ధాన్యం కేటాయింపులుఎక్కువగా కావాలంటే బస్తాకు రూ. 5 వరకు డిమాండ్ పెరుగుతుంది. లక్షలాది బస్తాలు దిగే పెద్ద మిల్లుల నుండి అధికారులకు అయాచితంగా లక్షల రూపాయల ఆదాయం సమకూరుతోంది. ఈ లంచాల వ్యవస్థలో నిజాయితీగా వ్యాపారం చేయాలనుకునే మిల్లర్లకు మనుగడ కష్టంగా మారుతోంది.



### భౌతిక తనిఖీల పేరుతో బ్లాక్‌మెయిలింగ్

నిజాయితీగా వ్యాపారం చేసుకునే రైస్ మిల్లర్లను వేధించడానికి అధికారులు ఉపయోగించే అత్యంత క్రూరమైన, అప్రజాస్వామికమైన వ్యూహమిది. అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ, కేవలం మామూళ్లు ఇవ్వలేదనే కక్షతో లేదా లంచాల కోసం లొంగదీసుకోవడానికి "భౌతిక తనిఖీ" అనే ని బంధనను అధికారులు ఒక ఆయుధంగా వాడుకుంటున్నారు. మిల్లర్లు వాపోతున్న ఈ క్షేత్రస్థాయి దారుణ పరిస్థితి వెనుక ఉన్న అసలు నగ్నసత్యాలు మరియు దీనివల్ల వారు ఎదుర్కొంటున్న నష్టాలను పరిశీలిస్తే హఅదయం ద్రవించకమానదు. ఉదాహరణకు ఒక ఆధునిక రైస్ మిల్లులో వేలాది, లక్షలాది ధాన్యం లేదా బియ్యం బస్తాలను పద్ధతి ప్రకారం అమర్చుతారు. నెట్టు కట్టిన బస్తాలను తనిఖీ పేరుతో కిందకు దించడం, మళ్లీ వాటిని యథాస్థానంలో అమర్చడానికి భారీగా హమాలీ కూలీలు అవసరమవుతారు. ఇందుకోసం మిల్లర్లు సొంత జేబు నుండి రూ. 5 నుండి 6 లక్షల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. తనిఖీ పూర్తయిన తర్వాత మిల్లులో అన్నీ సక్రమంగానే ఉన్నాయని తేలితే, అధికారులు కేవలం 'ఆల్ క్లియర్' అని చెప్పి వెళ్ళిపోతారు. కానీ, వారి వల్ల మిల్లర్‌కు అయిన ఈ లక్షల రూపాయల నష్టాన్ని భరించడానికి పౌరసరఫరాల శాఖ లో ఎలాంటి నిబంధనా లేదు. లక్షలాది బస్తాలను కదిలించి, తిరిగి అమర్చడానికి 5 నుండి 6 రోజుల సమయం పడుతుంది. ఈ తనిఖీల హడావుడి వల్ల మిల్లులో సాధారణ మిల్లింగ్ ప్రక్రియ పూర్తిగా స్తంభించిపోతుంది. ప్రభుత్వం విధించిన గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అప్పగించకపోతే మళ్లీ మిల్లర్లకే పెనాల్టీలు పడతాయి. అధికారుల వేధింపుల వల్ల పని ఆగిపోతే, ఆ ఆలస్యానికి కూడా మిల్లర్లనే బాధ్యులను చేస్తారు. ఇది కేవలం భౌతిక తనిఖీ మాత్రమే కాదు, మిల్లర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే బ్లాక్‌మెయిల్ తంత్రం."నువ్వు లంచం ఇవ్వకపోతే.. ప్రతి వారం ఇలాగే తనిఖీలు చేసి నీకు లక్షల్లో నష్టం తెస్తాం. వ్యాపారం ఎలా చేసుకుంటావో చూస్తాం" అనే పరోక్ష హెచ్చరికను అధికారులు ఈ చర్య ద్వారా పంపుతారు. వ్యాపారంలో లాభాల కంటే, అధి కారుల వేధింపుల వల్ల అయ్యే ఈ వఅధా ఖర్చులకే భయపడి చాలామంది మిల్లర్లు ఆఖరికి వారి డిమాండ్లకు తలవంచుతున్నారు. దీనికితోడు విజిలెన్స్ లేదా సివిల్ సప్లైస్ అధికారులు మిల్లుల్లో భౌతిక తనిఖీలు చేసినప్పుడు చిన్నపాటి వ్యత్యాసాలు ఉన్నా, వాటిని భారీ కుంభకోణాలుగా చిత్రీకరిస్తామని బెదిరిస్తారు. లంచాలు ఇవ్వని మిల్లర్లపై క్రిమినల్ కేసులు పెడతామని, ఆర్.ఆర్ (రెవెన్యూ రికవరీ) చట్టం కింద ఆస్తులు జప్తు చేస్తామని బెదిరించడం ద్వారా వారిని తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు. అధికారులు ఆశించిన స్థాయి లో లంచాలు ఇవ్వకపోతే మిల్లు కోడ్ బ్లాక్ చేయడం, సకాలంలో అనుమతులు ఇవ్వకపోవడం వంటి చర్యల ద్వారా నిజాయితీపరులను కూడా బలవంతంగా అవినీతి మార్గంలోకి నెడుతున్నారు.



### దీనికి పరిష్కారం లేదా?

శాస్త్రసాంకేతికత ఇంతగా పెరిగిన ఈ రోజుల్లో కూడా లక్షలాది బస్తాలను మనుషులతో కిందకు దించి లెక్కపెట్టడం అనేది కేవలం వేధింపుల కోసమే. ఇందుకు ప్రభుత్వం కొన్ని పరిష్కారాలను అమలు చేయాలి. మిల్లుల్లో ఉన్న స్టాక్‌ను భౌతికంగా కదపకుండా, కేవలం 3డి స్కానింగ్ లేదా డ్రోన్ టెక్నాలజీ ద్వారా కొన్ని గంటల్లోనే బస్తాల సంఖ్యను ఖచ్చితంగా లెక్కించే సాంకేతికత ప్రస్తుతం అందుబాటులో ఉంది. దీన్ని పౌరసరఫరాల శాఖ ఎందుకు వాడటం లేదనేది పెద్ద ప్రశ్న. తనిఖీల్లో ఎలాంటి తప్పులు దొరకనప్పుడు, ఆ తనిఖీ వల్ల మిల్లర్‌కు అయిన హమాలీ ఖర్చులను సదరు తనిఖీ చేసిన అధికారుల జీతాల నుంచే రికవరీ చేసేలా కఠినమైన చట్టం తేవాలి. అప్పుడేఅధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం మానేస్తారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి, ప్రభుత్వానికి బియ్యం అందిస్తున్న వ్యాపారులను దొంగల్లా చూస్తూ, లంచాల కోసం ఇలా శారీరకంగా, ఆర్థికంగా వేధించడం వ్యవస్థీకఅత నేరం కిందకే వస్తుంది.



### వ్యవస్థీకృత లోపాలు

అవినీతి ఇంత దారుణంగా పెరగడానికి పౌరసరఫరాల శాఖలోని పాలనాపరమైన లోపాలు ప్ర ధాన కారణం. ధాన్యం కేటాయించే అధికారం, మిల్లులను తనిఖీ చేసే అధికారం ఒకే విభాగం లేదా ఒకే స్థాయి అధికారుల చేతుల్లో కేంద్రీకృతమై ఉండటంతో జవాబుదారీతనం లోపించింది. క్షేత్రస్థాయిలో ధాన్యం మాయమైనా లేదా నాణ్యత లేని బియ్యం సరఫరా అవుతున్నా... లంచాలు అందినప్పుడు అధికారులు "అన్నీ సక్రమంగా ఉన్నాయి" అని తప్పుడు నివేదికలు ఇస్తారు. అదే లంచాలు ఇవ్వకపోతే నిబంధనలను కఠినంగా వర్తింపజేస్తూ వేధిస్తారు. కరీంనగర్ ఉదంతంలో జరిగినట్లుగా, వ్యాపారంలో నష్టాలు ఒకవైపు... అధికారుల నుండి వచ్చే క్రిమినల్ కేసుల భయాలు, బెదిరింపులు మరోవైపు మిల్లర్ల కుటుంబాలను తీవ్రమైన మానసిక వేదనకు గురిచేస్తున్నాయి. గౌరవప్రదంగా బతకాలనుకునే కుటుంబాలు, సమాజంలో కేసులు-అరెస్టుల వల్ల వచ్చే అవమానాన్ని తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై సీఐడీ దాడులు నిర్వహిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకాలంటే అధికారుల అవినీతిని కూడా సమానంగా అణచివేయాలి. ఆన్‌లైన్ ప్రొక్యూర్మెంట్ సిస్టమ్‌లో మానవ ప్రమేయాన్ని పూర్తిగా తగ్గించడం, తనిఖీల బాధ్యతలను థర్డ్ పార్టీ లేదా స్వతంత్ర సంస్థలకు అప్పగించడం ద్వారా మాత్రమే జిల్లా స్థాయి అధికారుల వేధింపులకు అడ్డుకట్ట వేయవచ్చు.



### అవినీతి అధికార్ల స్పందన

ఒకవైపు నిజాయితీ గల మిల్లర్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యల లాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకుంటుంటే, బాధ్యులైన అవినీతి అధికారుల స్పందన అత్యంత అమానవీయంగా, నిర్వే దంగా మరియు బాధ్యతారాహిత్యం గా ఉంటోంది. ఇలాంటి విషాద సంఘటనలు జరిగినప్పుడు అవినీతి అధికారులు తమను తాము కాపాడుకోవడానికి తమ వేధింపుల వల్లే ఆత్మహత్య జరిగిందని తెలిసినప్పటికీ, ఆ నిందను మృతుల పైకే నెట్టేయడానికి ప్రయత్నిస్తారు. సదరు మిల్లర్ వ్యాపారంలో నష్టాలు రావడం వల్లే ఆత్మహత్య చేసుకున్నారు", లేక "వారికి కుటుంబ సమస్యలు ఉన్నాయి" అని ప్రచారం చేస్తారు. తాము చేసిన అక్రమ తనిఖీలను, డిమాండ్ చేసిన లంచాల ప్రస్తావనను పూర్తిగా దాచిపెట్టి, దీనికి పౌరసరఫరాల శాఖకు ఎలాంటి సంబంధం లేదనే కలరింగ్ఇస్తారు. ఒకవేళ మిల్లర్ల అసోసియేషన్ లేదా బాధితుల కుటుంబాలు అధికారుల వేధింపులను నిలదీస్తే... వారు "నిబంధనల" వెనుక దాక్కుంటారు."మేము ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే భౌతిక తనిఖీలు చేశాం. రికార్డులు తనిఖీ చేయడం మా విధి. దీన్ని వేధింపులు అనడం తప్పు" అంటూఒక రకమైన అధికారిక అహంకారాన్ని ప్రదర్శిస్తారు. తాము కేవలం విధి నిర్వహణ మాత్రమే చే శామని, ఇందులో ఎలాంటి వ్యక్తిగత కక్షలు లేవని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతారు. ఒక మిల్లర్ బలైన వెంటనే, సదరు జిల్లా స్థాయి అధికారి తన లంచాల నెట్‌వర్క్‌ను కాపాడుకోవడానికి తక్షణ చర్యలు చేపడతారు. బాధితుడితో మాట్లాడిన ఫోన్ కాల్స్, వాట్సాప్ చాట్లు, మరియు మధ్యవర్తుల ద్వారా జరిపిన సంభాషణల రికార్డులను డిలీట్ చేయిస్తారు. సదరు మిల్లుకు సంబంధించిన తనిఖీ నివేదికలను ఆఫీస్ రికార్డుల్లో రాత్రికి రాత్రే అనుకూలంగా మార్చేసే ప్రయత్నాలుజరుగుతాయి. ఇలాంటి సంక్షోభ సమయాల్లో క్షేత్రస్థాయి అధికారులు తమ అసోసియేషన్ల అండను వెతుక్కుంటారు. "ఉద్యోగులపై ఒత్తిడి తెస్తే విధులు బహిష్కరిస్తాం" అని పరోక్ష హెచ్చరికలు జారీ చేయిస్తారు. స్థానిక రాజకీయ నాయకుల సాయంతో విచారణలు తమ దాకా రాకుండా, ఒకవేళ వచ్చినా కేవలం బదిలీలతో ముగిసిపోయేలా తెరవెనుక చక్రం తిప్పుతారు.





### కేసు తీవ్రతను తగ్గించే యత్నం

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లోని కింది స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ఒ కే అవినీతి గొలుసుకట్టు ఉండటం వల్ల, ఒకరిని కాపాడటానికి మరొకరు ప్రయత్నిస్తారు. ఉన్నతాధికారుల విచారణ కమిటీలు వచ్చినప్పుడు క్షేత్రస్థాయి వాస్తవాలు బయటకు రాకుండా అంతా ఏకతాటిపై నిలిచి అబద్ధాలు చెప్తారు. అవినీతి అధికారులు తమ స్వార్థం కోసం మిల్లర్లను బలితీసుకున్నప్పుడు వారిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించదు. పైగా, ఆ తప్పును వ్యవస్థ లోపంగానో లేదా బాధితుడి వ్యక్తిగత బలహీనతగానో చిత్రీకరించి, తాము మాత్రం చట్టం నుండి సురక్షితంగా తప్పించుకోవాలనే క్రూరమైన వైఖరినే ప్రదర్శిస్తారు.



### ఉన్నతాధికార్లకు ఫిర్యాదులు

జిల్లా పౌరసరఫరాల అధికారుల వేధింపులు మరియు భౌతిక తనిఖీల పేరిట జరుగుతున్న ఆక స్మిక దాడులపై తెలంగాణ రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రభుత్వం మరియు ఉన్నతాధికారుల దఅష్టికి ఉమ్మడిగా పలుమార్లు ఫిర్యాదులు తీసుకెళ్లింది. నల్గండ మరియు కరీంనగర్ వంటి ప్రధాన జిల్లాల్లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉమ్మడిగా సమావేశమై నిరసనలు తెలిపారు. నిబంధనల ప్రకారం నడుచుకునే మిల్లర్లను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేయడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. "అన్నీ సక్రమంగా ఉన్నా తనిఖీల పేరిట వేధిస్తే మిల్లులను పూర్తిగా మూసివేస్తాం" అని ప్రభుత్వానికి అల్టిమేటం కూడా ఇచ్చారు. కేవలం లంచాల కోసమే మార్కెట్ లైసెన్స్ ల పునరుద్ధరణను అధికారులు నెలల తరబడి తొక్కిపెడుతున్నారని ఉన్నతాధికారులకు ఇచ్చిన వినతిపత్రాల్లో పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి మిల్లర్లకు రావలసిన సీఎంఆర్ మిల్లింగ్ చార్జీల బకాయిలను సకాలంలో విడుదల చేయడం లేదని, దీనివల్ల మిల్లుల నిర్వహణ భారంగా మారిందని పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బస్తాలను కిందకు దించి లెక్కపెట్టే పాతకాలపు భౌతిక తనిఖీ పద్ధతిని మార్చాలని అసోసియేషన్ గట్టిగా డిమాండ్ చేసింది. దీనివల్ల మిల్లర్లకు అయ్యే అదనపు హమాలీ ఖర్చులను (రూ. 5 నుండి 6లక్షలు) ప్రభుత్వం భరించాలని లేదా డిజిటల్ స్కానింగ్ పద్ధతులను ప్రవేశపెట్టాలని కోరింది.


పూర్తి వార్త 12వ పేజీలో



22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 27-10-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 183 రూ॥ 6.00







# భవిష్యత్తు రాజకీయం.. కేసీఆర్ దే నాయకత్వం!

## థర్డ్ ఫ్రంట్ కు కేసీఆర్ రెడీ!?





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- ఆనాడు ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్... నేడు కేసీఆర్ థర్డ్ ఫ్రంట్!
- బీజేపీ కి వ్యతిరేక పవనాలు.. ప్రాంతీయ పార్టీలకు మంచి రోజులు?
- కేసీఆర్ తో మొదలు కానున్న కొత్త కూటమి!
- భవిష్యత్తుకు భరోసా, భద్రత కేసీఆర్!
- ఇక జాతీయ రాజకీయాలలో కేసీఆర్ కీలకం!
- భద్రత అంటే బీఆర్ఎస్ .. భరోసా అంటే కేసీఆర్!
- కరోనా కాలాన్ని గట్టెంకించిన ధీరుడు!
- ఇలాంటి గడ్డుకాలాన్నైనా ఎదుర్కొనే వీరుడు!
- స్థిత ప్రజ్ఞత లో సిద్ద హస్తుడు!
- కేసీఆర్ అంటేనే తెలంగాణ కు దైర్యం.





- కేసీఆర్ అంటేనే తెలంగాణ కు వరం.
- దేశానికి ఇప్పుడు కేసీఆర్ ఎంతో అవసరం.
- కేసీఆర్ చెప్పే ప్రతి మాట నిత్యం.
- కేసీఆర్ ఆలోచన నిత్య సత్యం.
- కేసీఆర్ ప్రజలను నిరాశ వాదులుగా మార్చడు.
- దైర్యం నింపి ఆశా వాదులుగా మార్చుతాడు.
- కేసీఆర్ దేశ రాజకీయాలలో సమూల మార్పులు తెస్తాడు.
- దేశాన్ని సస్యశ్యామలం చేస్తాడు!
- దేశాన్ని అన్నపూర్ణ గా మార్చేస్తాడు!
- ఒక్క సారి అవకాశం వస్తే దేశాన్ని నెంబర్ వన్ చేస్తాడు.
- అటు పారిశ్రామిక ప్రగతి పరుగులు పెట్టిస్తాడు.
- ఐటికి ఇండియా ను కేరాఫ్ అడ్రస్ చేస్తాడు.



**హైదరాబాద్, నేటిధాత్రి:**

కేసిఆర్ అనే మూడు పదాలు కాదు. మూడు తరాలుకాదు, మూడు యుగాలకు గుర్తుండిపోయే పేరు. వచ్చే తరాలు కొలిచే దేవుడు. అందుకే తెలంగాణ సాధన సంకల్పం చేశాడు. తెలంగాణ సాదించిన నాయకుడు. కేవలం కేసిఆర్ వల్లనే తెలంగాణ రాలేదు? అని ప్రత్యర్దులు అంటారు. అది కూడా నిజమే. కాని తెలంగాణలో ఉద్యమ చైతన్యాన్ని నింపింది కేసిఆర్. తెలంగాణ సాధన కోసం ముందుండి నడిచింది కేసిఆర్. సకల జనుల్లో ఉద్యమ స్పూర్తి నింపింది కేసిఆర్. చరిత్రలో ఏ యుద్దం గురించి చెప్పుకున్న విజయం ఒక్కరికే సొంతం. అలాగే తెలంగాణ సాధన అనేది కేసిఆర్‌కు మాత్రమే సొంతం. ఎందుకంటే ధర్మం కోసం సాగిన కురుక్షేత్ర యుద్దంలో 18 రోజుల పాటు 18లక్షల మంది సైనికులు చనిపోయారు. కాని గెలిచింది పాండువులు అని చెప్పుకుంటాము. అలాగే తెలంగాణ సాధన అనేది ఒక ధర్మ పోరాటం. ఆ పోరాటంలో ఎంతో మంది త్యాగ ధనులు సమిధలయ్యారు. వారి త్యాగాలను కేసిఆర్ ఏనాడు తక్కువ చేయలేదు. కేవలం నా వల్లనే తెలంగాణ వచ్చిందని చెప్పలేదు. దేశ స్వాతంత్ర్యం కోసం 1857 సిపాయిల తిరుగుబాటు నుంచి పోరాటం మొదలైంది. ఎంతోమంది దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు చేశారు. అతి వాదులున్నారు. మిత వాదులున్నారు. సాయుధ పోరాటం చేసిన వాళు న్నారు. ఆత్మ బలిదానాలు చేసిన వాళ్లున్నారు. అంతిమంగా అహింస అనే ఆయుధంతో, సహాక నిరాకరణ అనే తంత్రంతో మహాత్మాగాంధీ సాగించిన పోరాటమే అంతిమంతా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది. అందులోనూ కొన్ని సార్లు మహాత్మా గాంధీ మాటలు వినకుండా పోరాటం చేసిన వాళ్లున్నారు. 100సంవ్సత్సరాల పాటు సాగిన దేశ స్వాతంత్ర్యం గాంధీ కాలంలో సాధించబడింది. మహాత్మాగాంధీ ఆలోచనలు మాత్రమే అమయ్యాయి. అలాగే తెలంగాణ, ఆంద్రా కలిసిన నాటి నుంచి మొదలైన తెలంగాణ ఉద్యమం చిన్నదేమీ కాదు. దేశ స్వాతంత్ర్యం పరాయి పాలకులతో వంద సంవత్సరాల పాటు సాగితే, తెలంగాణ ఉద్యమం మన పాలకులతోనే 60ఏళ్లు సాగింది. చివరికి కేసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సాధన జరిగింది. తెలంగాణ ఉద్యమాన్ని గాంధీజీస్పూర్తిగా రక్తపు చుక్క చిందించకుండా, అహింస వైపు ఉద్యమం మల్లకుండా సాగించిన వీరుడు కేసిఆర్. 1969లో జరిగిన ఉద్యమైనా, ఆ తర్వాత జరిగిన అనేక ఉద్యమాలైనా హింసాత్మక ఘటనలతో అణివేయ బడ్డాయి. కాని కేసిఆర్ సాగించిన తెలంగాణ ఉద్యమాన్ని పక్కదారిపట్టకుండా పకడ్బందీగా సాగించడంలో కేసిఆర్ విజయం సాధించారు. తెలంగాణను సాదించి ప్రజలకు అందించారు. దీపం పక్కన మిను పురుగుల చేరి ఆ వెలుగు మా వల్లనే అనుకుంటే సరిపోదు. ఎంతో మంది కవులు, కళాకారులు, ఉద్యమ కారులు, పసి పిల్లలన ఉంచి పండు ముసలి వరకు జై తెలంగాణ అన్నారు. కాని ఆ సమయంలో బిజెపి నాయకులు ఎందుకు జై తెలంగాణ అనలేదు. కాంగ్రెస్ నాయకులు ఎందుకు తెలంగాణ కోసం రాజీనామాలు చేయలేదు. తెలంగాణ రాదని సమైక్యవాదులు గట్టిగా మాట్లాడుతుంటే, తెలంగాణ వస్తుంది. సాధిస్తామని చెప్పిన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్కరైనావున్నారా? సోనియాగాంధీని నిలదీసిన వాళ్లున్నారా? తెలంగాణ ప్రకటన రాగానే ఆంద్రా నాయకులంతా రాజీనామాలు చేశారు. ఏకంగా తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌పార్టీకి కిరణ్‌కుమార్ రెడ్డి లాంటి వాళ్లు గుడ్ బై చెప్పారు. కాని తెలంగాణ ప్రకటన వెనక్కి తీసుకున్న తర్వాత ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడైనా రాజీనామాలు చేసిన బైటకు వచ్చారా? ఎంతో గొప్ప హృదయంతో తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియాకే దక్కిందని చెప్పారు. అలా చెప్పిన నాయకుడు, చెప్పగలిన నాయకుడు చిరిత్రలో కూడా ఒక్క కేసిఆర్ మాత్రమే కనిపిస్తాడు. అంత గొప్ప ఆలోచనా పరుడు కేసిఆర్. అసలు తెలంగాణ రావడమే ఇష్టం లేని నాయకుడు కేసిఆర్ చేసిన పనులను గొప్పగా చెప్పలేరు. తమ రాజకీయ భవిష్యత్తుకోసం పాలేర్లుగా ఊడిగం చేయడానికి అలవాటు పడిన వాళ్లు తెలంగాణ కోసం పనిచేయలేదు. ఆంద్రా నాయకుల అడుగులకు మడుగులొత్తారు. కనీసం తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఆత్మగౌరవంతో బతకని వాళ్లు ఇంకా చాల మంది వున్నారు. కాని కేసిఆర్ అలా కాదు. తెలంగాణ కోసమే రాజకీయాలు చేశారు. తెలంగాణ కోసం తాను పదవుల్లో కొనసాగారు. తెలంగాణ కోసమే పదవులు వదులుకున్నారు. తెలంగాణ కోసమే ఆమరణ దీక్ష చేశారు. తెలంగాణ కోసమే ప్రాణాలను సైతం లెక్క చేయలేదు. కేసిఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని దీక్ష చేసిన నాయకుడు చరిత్రలో ఒక్క కేసిఆర్ తప్ప మరొకరు కనిపించరు. మహాత్మా గాంధీ కూడా అలాంటి దీక్ష చేయలేదు. ప్రాణాలను ఫణంగా పెట్టే యోచన చేయలేదు. అలాంటి కేసిఆర్‌ను నిందిస్తూ రాజకీయం చేస్తున్న వాళ్లను కూడా తెలంగాణ జనం నమ్మడం నిజంగా విడ్డూరం. అరవై ఏళ్లు పాటు కష్టం చూసిన వాళ్లు, కన్నీళ్లను దిగమింగిన వాళ్లు కూడా కేసిఆర్‌ను కాదనుకున్నారు. కేసిఆర్ మీద ప్రత్యర్థులు విమర్శలు చేస్తే నమ్మారు. రాజకీయ ప్రత్యర్థులు చెప్పిన అబద్దాలను నమ్మి ఓడించారు. ఎన్నికల నాడు జనం ఒక్క నిమిషం ఉమ్మడి రాష్ట్రంలో కష్టాలను గుర్తు చేసుకొని వుంటే రాజకీయం ఇలా వుండేది కాదు. తెలంగాణ మళ్లీ కరువును చూసి వుండేదికాదు. రైతులు కష్టాలు మళ్లీ చూసే వారు కాదు. నీళ్లు లేక పంటలు వదులుకునే వాళ్లు కాదు. కన్న ఊరును, తల్లి లాంటి పొలాన్ని , భూమిని ఇంటిని వదులకొని పక్క రాష్ట్రాలకు బతకపోయిన రోజులు కూడా మర్చిపోయి కేసిఆర్‌ను కాదనుకున్నారు. అరవై ఏళ్ల గోసను తీర్చి, ఇక బతుకుదండగ అని ఏడ్చిన వాళ్లకు పండుగ తెచ్చిన కేసిఆర్‌ను కాదనుకున్నారు. నిజాలు మర్చిపోయారు. అబద్దాలను నమ్మారు. ప్రజలు ఎంతో విజ్ఞులు అని అంటుంటారు. కాని ఆ ప్రజల విజ్ఞత ఏమైంది. ఒకప్పుడు పంటలు పండితే చాలు. నీళ్లుంటే చాలు. ఎవుసం సాగితే చాలు. ఒక్క పంటపండినా చాలు అనుకున్నారు. కాని ఏడాదికి మూడు పంటలు పండేలా కాలం తెచ్చిన పాలకుడు కేసిఆర్. అందుకే రెండు పంటలకు మాత్రమే రైతు బంధు ఇచ్చుడేంది. మూడు పంటలకు ఎందుకు ఇవ్వవని కేసిఆర్‌ను రాజకీయ ప్రత్యర్థులు ప్రశ్నించిన రోజులున్నాయి. మరి అలా ప్రశ్నించిన వాళ్లను పాలకులు చేసిన ప్రజలు, ఒక్క పంటకు కూడా రైతు బంధు రాకుంటే అడిగే దిక్కులేదు. క్రాప్ హాలిడే ప్రకటిస్తేకూడా ప్రశ్నించే దిక్కులేదు. రైతులు నోరెందుకు మూగబోయింది. అంటే మనకు కేసిఆర్ వున్నాడు. అనే నమ్మకం. మళ్లీ మా కేసిఆర్ వస్తాడనే నమ్మకం. నరకం పోయి కేసిఆర్ వస్తే స్వర్గం తెస్తాడనే విశ్వాసం. గెలుపోటములు రాజకీయాల్లో సహజమే. కాని కేసిఆర్ గుండెల్లో తెలంగాణ వుంటుంది. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసిఆర్ వుంటాడు అని స్వయంగా కేసిఆరే చెప్పిన మాటలు నిజమౌతున్నాయి. తెలంగాణ అంతా కేసిఆర్ ను గుర్తు చేసుకుంటుంది. కేసిఆర్ వున్నప్పుడు ఎలా వుండేది? ఇప్పుడు ఎలా వుందని ప్రతి పల్లె గుర్తు చేసుకుంటుంది. కేసిఆర్‌ను ఓడించి తప్పు చేశామని తల్లిడిల్లుతోంది. ఇదిలా వుంటే దేశం కూడా కేసిఆర్‌ను పిలుస్తోంది. ఒక్క తెలంగాణను బాగు చేస్తే చాలా దేశాన్ని బాగు చేసే బాధ్యత నీకు లేదా? అని కేసిఆర్‌ను పిలుస్తోంది. పదేళ్లలో తెలంగాణను నీళ్ల గంగాళం చేసినట్లు దేశమంతా సస్యశ్యామలం కావాలంటే కేసిఆర్ రావాలి. కేసిఆర్ కావాలి. ప్రతిసంవత్సరం మన దేశ నదుల నుంచి సుమారు 40వేల టిఎంసిల నీళ్లు సముద్రాల పాలౌతున్నాయి. వాటిలో పావు వంతు వినియోగించుకున్నా దేశమంతా పచ్చ దనం పర్చుకుంటుంది. ప్రతి రైతు ఇంట సిరులు కురుస్తాయి. పారిశ్రామిక రంగానికి అవసరమైన నీళ్లు అందుతాయి. కావాల్సినంత కరంటు ఉత్పత్తి అవుతుంది. దేశంలో వున్న చెరువులు, కుంటలు, కాలువల్లో నిరంతరం నీళ్ల జలధారలు పారుతుంటాయి. నీళ్లకరువు లేకుండాపోతుంది. దేశాన్ని ఇప్పటి వరకు ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్, బిజేపిలు రాజకీయం మాత్రమే చేశాయి. బిజేపి పూర్తిగా రాజకీయమే చేస్తూ దేశాన్ని పాలిస్తోంది. అటు అటల్ కాలంలో ఒక్క ప్రాజెక్టు కట్టలేదు. కాని దేశం వెలిగిపోతోందని ప్రచారం చేసుకంటే జనం కర్రు కాల్చి వాత పెట్టారు. ఇప్పుడు వికసిత్ భారత్ అంటూ పన్నెండేళ్ల నుంచి ఒక్క చెక్ డ్యాం కూడా కట్టలేదు. అందుకే జనం మళ్లీ ప్రాంతీయ పార్టీల వైపు చూస్తున్నారు. రాష్ట్రాల హక్కులను కాపాడే నాయకుల కోసం ఎదరుచూస్తున్నారు. కేసిఆర్ దేశ రాజకీయాల్లోకి వస్తే దేశం కళకళలాడు తుందని చర్చించుకుంటున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



మంగళవారం 27-10-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 183 రూ॥ 6.00



- 148 మీటర్ల ఒప్పందం పునఃపరిశీలనకు సిద్ధం
- ముంపు, నీటి లభ్యత, సాంకేతిక అంశాలపై సమగ్ర అధ్యయనం
- మహారాష్ట్ర రైతులకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సంసిద్ధత
- ఆదివాసీల సాగు, తాగునీటి కల సాకారం చేయాలని రేవంత్ విజ్ఞప్తి
- ఆదిలాబాద్ అభివృద్ధికి రక్షణ, పౌర విమానాశ్రయంతో ఊతం
- డిసెంబరు 7-9న హైదరాబాద్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ' సదస్సు.. ఫడ్నవీస్‌కు ఆహ్వానం

# తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర సానుకూలం!



## 152 మీటర్ల ఎత్తుపై కీలక చర్చలు.. అధికారుల కమిటీ ఏర్పాటుకు ఫడ్నవీస్ ప్రతిపాదన

ముంబై, నేటిధాత్రి:

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల్లో కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై కీలక ముందడుగు పడింది. ప్రాణహిత నదిపై నిర్మించతలపెట్టిన బ్యారేజీ ఎత్తును 148 మీటర్ల నుంచి 152 మీటర్లకు పెంచాలన్న తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. అయితే, మహారాష్ట్రకు, అక్కడి ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ అంశంపై సాంకేతిక, పర్యావరణ, ముంపు ప్రభావాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖల ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సోమవారం ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్‌హౌస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం ఫడ్నవీస్‌తో సమావేశమైంది. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు.

### ఐదు దశాబ్దాల నిరీక్షణకు పరిష్కారం దిశగా..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజనులు, ఆదివాసీల సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు అత్యంత కీలకమని తెలంగాణ ప్రభుత్వం వివరించింది. 1975 అక్టోబరు 6న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మహారాష్ట్ర నేత ఎస్.బి. చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి ఈ ప్రాంతానికి సాగునీరు అందించే ప్రయత్నాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. ఐదు దశాబ్దాలుగా ప్రతిపాదనలు, చర్చలు జరిగినా ఆశించిన పురోగతి సాధించలేకపోయామని వివరించారు. 2016లో బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందని తెలిపారు. అయితే, ఆ ఎత్తుతో నిర్మిస్తే తెలంగాణకు అవసరమైన నీటిని గురుత్వాకర్షణ ఆధారంగా తరలించడంలో పరిమితులు ఎదురవుతాయని పేర్కొన్నారు.

### గ్రావిటీ నీటి తరలింపునకు 152 మీటర్లు అవసరం

బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచడం వల్ల నీటిని గురుత్వాకర్షణ ఆధారంగా తరలించే అవకాశాలు మెరుగుపడతాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. పంపింగ్ కోసం విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతోపాటు నిర్వహణ వ్యయాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రస్తుత విద్యుత్ అవసరాలు, ఇంధన వ్యయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు, ప్రాజెక్టు దీర్ఘకాలిక నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదన రూపొందించినట్లు చెప్పారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాంకేతిక, ఆర్థిక అంశాలను మహారాష్ట్ర ప్రభుత్వానికి వివరించారు.

### ముంపు భూములకు పరిహారం ఇస్తాం

బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్ర పరిధిలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు ఆ రాష్ట్ర నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణ, ప్రభావిత రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ముంపు ప్రభావాన్ని సమగ్రంగా అంచనా వేసి, ఇరు రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనాలని కోరారు.

### ఆదివాసీల ఆకాంక్షలు నెరవేరాలి

సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు కలిగిన తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అపారమైన సహజ వనరులు, సాంస్కృతిక వారసత్వం కలిగిన ప్రాంతమైనప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిందని వివరించారు. గిరిజనులు, ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కొమురం భీమ్ సాగించిన 'జల్, జంగల్, జమీన్' పోరాటాన్ని గుర్తుచేస్తూ.. ఆ ప్రాంత ప్రజల సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు మహారాష్ట్ర సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### విమానాశ్రయంతో సరిహద్దు ప్రాంతాలకు ప్రయోజనం

ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయాల ప్రాధాన్యాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సదుపాయాలు అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికీ ఊతం లభిస్తుందని తెలిపారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతోపాటు ఆర్థిక కార్యకలాపాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీని కేవలం సాగునీటి ప్రాజెక్టుగా కాకుండా రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే కీలక ప్రాజెక్టుగా చూడాలని కోరారు.

### ఫడ్నవీస్ సానుకూల స్పందన

తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ.. బ్యారేజీ ఎత్తు పెంపు వల్ల తమ రాష్ట్రానికి, ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆ మేరకు సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత 148 మీటర్ల ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలు స్నేహభావంతో, సోదర రాష్ట్రాలుగా పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. గతంలోనూ ఇతర రాష్ట్రాలతో చర్చలు, సంప్రదింపుల ద్వారా అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకున్నామని గుర్తుచేశారు.

### అధికారుల కమిటీతో కార్యాచరణ ప్రణాళిక

తుమ్మిడిహెట్టి బ్యారేజీపై తదుపరి కార్యాచరణను నిర్ణయించేందుకు ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖల ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలని ఫడ్నవీస్ ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూముల విస్తీర్ణం, ప్రభావిత రైతులకు పరిహారం, పర్యావరణ అంశాలు, సాంకేతిక ప్రత్యామ్నాయాలను కమిటీ పరిశీలించనుంది. అవసరమైన అధ్యయనాలు, ఇరు రాష్ట్రాల అధికారుల సంప్రదింపుల అనంతరం తదుపరి సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. కేంద్ర జల సంఘం పరిధిలోని సాంకేతిక పరిశీలనలూ కొనసాగనున్నాయి. అధికారుల కమిటీ నివేదిక, తదుపరి చర్చల ఆధారంగానే బ్యారేజీ ఎత్తుపై తుది నిర్ణయం వెలువడనుంది.

### 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు ఫడ్నవీస్‌కు ఆహ్వానం

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్'కు హాజరుకావాలని సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను ఆహ్వానించారు. ఈ ఆహ్వానంపై ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించి, సదస్సుకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

## సిరిసిల్ల ఆసుపత్రికి రూ.30 లక్షల వైద్య పరికరాలు

### కేటీఆర్ చొరవతో సీఎస్ఆర్ నిధుల సమీకరణ.. రోగులకు అందుబాటులోకి



సిరిసిల్ల,నేటిధాత్రి:

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) నిధుల ద్వారా దాదాపు రూ.30 లక్షల విలువైన వైద్య పరికరాలు సమకూరాయి. ఈరోజు కేటీఆర్ ఈ పరికరాలను ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేటీఆర్ ఈ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించలేని పేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఈ పరికరాలను సమకూర్చేందుకు కృషి చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, గతంలో కల్పించిన సదుపాయాల పరిరక్షణపై నిర్లక్ష్యం చూపుతోంది.

ఈ నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగుల అవసరాలను గుర్తించి, సీఎస్ఆర్ నిధుల ద్వారా సుమారు రూ.30 లక్షల విలువైన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరికరాల వినియోగంతో ఆసుపత్రిలో వైద్య సేవలకు అవసరమైన సదుపాయాలు మరింత బలోపేతం కానున్నాయి.

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి పేద రోగికి నాణ్యమైన వైద్యం అందాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం సిరిసిల్ల ప్రజలకు ఉపయోగపడనుంది. వైద్య పరికరాలను సమర్థవంతంగా వినియోగిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని స్థానికులు



ఆశిస్తున్నారు.

తాజాగా రూ.30 లక్షల విలువైన వైద్య పరికరాలు అందుబాటులోకి రావడంతో ఆసుపత్రిలో వైద్య సేవలకు అవసరమైన సదుపాయాలు మరింత బలోపేతం కానున్నాయి. పరికరాలను సమర్థంగా వినియోగించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు!



- తుమ్మిడిహెట్టి పేరుతో మేడిగడ్డను నిర్లక్ష్యం చేస్తారా?
- హరీశ్‌రావు ధ్వజం.. ప్రాజెక్టులపై ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు



- మహారాష్ట్రతో చర్చలకు మాకు 42 రోజులే.. మీకు 1,054 రోజులు పట్టింది
- 152 మీటర్ల ఎత్తుపై సీడబ్ల్యూసీ మూడు లేఖలు.. నీటి లభ్యతపై అప్పుడే స్పష్టత
- రూ.25 వేల కోట్లతో నీళ్ల తెచ్చి సుందిళ్లలో పోస్తారా?
- తుమ్మిడిహెట్టి డీపీఆర్ ఏది? ఆయకట్టు ఎంత? నీళ్లు ఎక్కడి నుంచి తెస్తారు?
- మేడిగడ్డ మరమ్మతులు చేపట్టండి.. కన్నెపల్లి మోటార్లు నడపండి
- నేను రాజీనామా చేస్తా.. గ్రావిటీతో నీళ్లు తెస్తానంటున్న ఉత్తమ్ సిద్ధమా?

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో సాగునీటి సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పేరుతో కాలయాపన చేస్తూ, కాళేశ్వరంలోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులను ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### 42 రోజులు.. మీకు 1,054 రోజులు!

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై మహారాష్ట్రతో చర్చలు ప్రారంభించేందుకు తమ ప్రభుత్వానికి 42 రోజులే పట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి 1,054 రోజులు పట్టిందని హరీశ్‌రావు అన్నారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడేళ్లు నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.

### డీపీఆర్ ఏది? నీళ్లెక్కడ?

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నీటి లభ్యత, ఆయకట్టు, వ్యయంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రూ.25 వేల కోట్లతో నీటిని సుందిళ్లకు తరలిస్తామంటున్న ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదికను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గ్రావిటీతో నీళ్లు తెస్తామన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాంకేతికంగా నిరూపించాలని సవాల్ విసిరారు.

### మేడిగడ్డను వినియోగంలోకి తేవాలి



మేడిగడ్డ మరమ్మతులు చేపట్టి, కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను నడపాలని హరీశ్‌రావు కోరారు. దేవాదుల, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పనితీరుపైనా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చెన్నూరు, వార్ధా ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయాలకు అతీతంగా వినియోగించి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు.

## ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసులో ఏడుగురు నిందితులు!

### నేపాల్‌కు మారువేషాల్లో వెళ్లి నలుగురిని పట్టుకున్న సిట్

హైదరాబాద్, నేటిధాత్రి:

జూబ్లీహిల్స్‌లో విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసులో ఏడుగురు నిందితులు పాల్గొన్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. మే 7న జరిగిన ఈ ఘటనలో తొలుత ఇద్దరిని అరెస్టు చేశామని, మే 19న ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశామని తెలిపారు. నేపాల్‌కు మారువేషాల్లో వెళ్లిన సిట్ అధికారులు నలుగురు కీలక నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఇంట్లో పనిచేసిన కల్పన ఈ హత్యలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తనూజ చేతులు, కాళ్లు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కడంతో ఊపిరాడక మృతి చెందినట్లు వివరించారు. నిందితులపై నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయని తెలిపారు.

### సైదాబాద్ హనీట్రాప్ కేసులోనూ దర్యాప్తు

సైదాబాద్ హనీట్రాప్ కేసులో నిందితుడు పవన్‌కుమార్ వేలాది



మందిని వలలోకి దించినట్లు గుర్తించామని సీపీ తెలిపారు. పోలీసులతో పాటు వివిధ రంగాలకు చెందినవారు బాధితులుగా ఉన్నారని, విదేశీయులను కూడా సామాజిక మాధ్యమాల ద్వారా ట్రాప్ చేసినట్లు వెల్లడించారు. నిందితుడిని కస్టడీలో విచారిస్తున్నామని, కేసులో సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

## పట్టభద్రుల ఓట్ల నమోదుపై బీఆర్ఎస్ ఫోకస్!

### నవంబర్ 6లోగా నమోదు పూర్తి చేయాలి: ఎంపీ వద్దిరాజు

భద్రాద్రి కొత్తగూడెం, నేటిధాత్రి:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి పట్టభద్రులను గుర్తించి, ఎన్నికల సంఘం ఫారం-18 ద్వారా నవంబర్ 6లోగా ఓటు నమోదు చేయించాలని సూచించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, వైద్యులు, న్యాయవాదులు, పాత్రికేయులు, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



పెట్టాలన్నారు. నమోదైన ఓటర్ల వివరాలను పార్టీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసేవారికి పార్టీలో గుర్తింపు, పదవులు లభిస్తాయని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.








- The 'Fine Rice' (Sanna Biyyam) Scam
- A Chain of Bribes
- Systemic Flaws in the Telangana Civil Supplies Department
- The Plight of Millers: Tyranny by Officials
- Losses of Hundreds of Crores to the State Exchequer
- The Lonely Struggle of Honest Millers and Officials

# Rice Millers' Plight... Officials' High-Handedness

## Custom Milling System in the Clutches of Corruption




- Harassment Transformed into Organized Crime
- A 'Web' of Bribes Entangling the Civil Supplies Department
- Technical Reforms: The Only Way Forward

**NetiDhathri , Hyderabad :**
Corruption and harassment are rampant at the field level within the Telangana Civil Supplies Department, leaving honest business operators as victims. The corrupt practices surrounding the Custom Milling Rice (CMR) and paddy procurement processes in the state are a recurring subject of concern. A recent incident—the suicide of a rice miller's wife in the undivided Karimnagar district—underscores the severe pressures and harassment inflicted by officials within this system. The network of corruption among district-level Civil Supplies officials (including District Supply Officers, District Managers, and vigilance staff) is so entrenched that they routinely disregard directives issued even by ministers and the Commissioner. Moreover, the fact that they have reached a point where they even disregard court orders clearly illustrates how deeply corruption entrenched has become within the Civil Supplies Department. The practice of officials demanding 'kickbacks'—from the initial allocation of grain to the completion of the milling process—operates like an organized network. There are allegations that certain district officials collect between ₹ 2 and ₹ 3 per bag for allocating grain to mills. If a miller seeks a larger allocation of fine-variety grain, the demand can rise to as much as ₹ 5 per bag. Large mills, which handle hundreds of thousands of bags, generate a substantial, illicit income for these officials. In this system of bribery, it is becoming increasingly difficult for millers who wish to conduct their business honestly to survive.

### Blackmailing under the Guise of Physical Inspections

This is a particularly cruel and undemocratic tactic employed by officials to harass rice millers who conduct their business honestly. Even when everything is in order, officials use the provision for "physical inspections" as a weapon—either out of spite because bribes were not paid, or as a means to coerce the millers into paying them. The stark, unpleasant reality behind this dire situation on the ground—and the losses it inflicts upon the millers—is truly heart-wrenching. For instance, in a modern rice mill, thousands or even hundreds of thousands of bags of paddy or rice are stacked in a systematic, organized manner. Under the pretext of an inspection, these stacked bags are taken down, and a large number of laborers are then required to restack them in their original positions. This forces the millers to incur an additional expense of 5 to 6 lakh rupees, paid out of their own pockets. Once the inspection is complete and it is confirmed that everything in the mill is perfectly in order, the officials simply declare "all clear" and walk away. However, there is no provision within the Civil Supplies Department to compensate millers for the losses—amounting to lakhs of rupees—incurred due to these actions. Moving and restacking hundreds of thousands of bags takes five to six days, and the chaos caused by these inspections brings the mill's regular milling operations to a complete standstill. If the Custom Milled Rice (CMR) is not delivered within the government-mandated deadline, the millers are penalized. Even if work is halted due to harassment by officials, the millers are held responsible for the resulting delays. This is not merely a physical inspection; it is a form of blackmail designed to break the millers' morale. Through these actions, officials send an implicit warning: "If you don't pay a bribe, we will conduct such inspections every week, causing you losses of lakhs. Let's see how you manage to run your business." Fearing these avoidable costs—which often exceed their actual business profits—many millers eventually succumb to the officials' demands. Furthermore, when Vigilance or Civil Supplies officials conduct physical inspections at the mills, they threaten to portray even minor discrepancies as massive scams. They subject millers who refuse to pay bribes to severe mental stress by threatening to file criminal cases against them and seize their assets under the Revenue Recovery (RR) Act. If the bribes do not meet the officials' expectations, they resort to tactics—such as blocking the mill's registration code or withholding necessary permits in a timely manner—thereby forcing even honest individuals into corruption.

### Is there no solution to this?

In this day and age, with such advanced science and technology, forcing humans to unload and count hundreds of thousands of sacks is nothing more than a form of harassment. The government must implement better solutions. Technologies—such as 3D scanning or drone-based systems—are currently available that can accurately count the number of sacks in a mill within a few hours, without the need to physically move the stock. A major question arises: why is the Civil Supplies Department not utilizing these technologies? Furthermore, if inspections reveal no irregularities, a strict law should be enacted to recover the labor costs incurred by the millers—due to these inspections—directly from the salaries of the officials who conducted them. Only then will officials stop acting in such an irresponsible manner. Treating business owners—who invest lakhs of rupees to supply rice to the government—like criminals, and subjecting them to physical and financial hardship in order to extract bribes, amounts to an organized crime.

### Systemic Flaws

Administrative shortcomings within the Civil Supplies Department are the primary reason for the alarming rise in corruption. Accountability is absent because the authority to allocate grain and the power to inspect mills are concentrated in the hands of a single department or officials at the same hierarchical level. If grain goes missing at the field level or if substandard rice is supplied, officials—upon receiving bribes—submit false reports claiming that "everything is in order." Conversely, if bribes are not paid, they harass the millers by strictly enforcing regulations. As seen in the Karimnagar incident, millers and their families are subjected to severe mental anguish—facing both business losses on one hand, and the threat of criminal cases and intimidation from officials on the other. Families that wish to live with dignity, unable to bear the social stigma associated with legal cases and arrests, are driven to take their own lives. While the state government is currently taking stern action—including CID raids—against millers involved in irregularities, a permanent solution requires curbing corruption among the officials themselves. Harassment by district-level officials can only be curtailed by minimizing human intervention in the online procurement system and by entrusting inspection responsibilities to third-party or independent agencies.

### The Response of Corrupt Officials

While honest millers, driven to extreme mental distress, are pushed to take drastic steps like suicide, the response from the corrupt officials responsible is profoundly inhumane, callous, and irresponsible. When such tragic incidents occur, these officials—fully aware that their own harassment led to the suicide—attempt to shield themselves by shifting the blame onto the deceased. They propagate narratives such as, "The miller died due to business losses," or "They were facing family problems." By completely concealing their own illicit inspections and the bribes they demanded, they create the impression that the Civil Supplies Department has no connection to the tragedy. If the Millers' Association or the victims' families confront them about this harassment, the officials hide behind "regulations," claiming, "We conducted physical inspections in accordance with government directives; verifying records is simply our duty." They display a sense of bureaucratic arrogance, dismissing any accusations by claiming, "Calling this 'harassment' is incorrect." They submit reports to their superiors asserting that they were merely performing their official duties and that no personal vendetta was involved. As soon as a rice miller is made a scapegoat, the district-level official takes immediate steps to protect their network of bribery. They ensure the deletion of records—such as phone calls, WhatsApp chats, and conversations held through intermediaries—with the victim. Efforts are made to alter inspection reports concerning the mill in the official records overnight, ensuring they favor the officials. During such crises, field-level officers seek the support of their respective associations, issuing veiled threats like, "If pressure is exerted on our employees, we will boycott our duties." With the help of local politicians, they pull strings behind the scenes to prevent investigations from reaching them; even if an inquiry does occur, they ensure it concludes with nothing more than a simple transfer.

### Attempting to Downplay the Gravity of the Case

Because a single, interconnected chain of corruption runs through the Civil Supplies Corporation—from lower-level staff to district-level officials—they protect one another. When investigative committees appointed by higher authorities arrive, they stand united in peddling lies to ensure the ground-level reality remains hidden. These corrupt officials feel absolutely no remorse when they sacrifice rice millers to serve their own selfish interests. It remains unseen. Moreover, they display a callous attitude—framing the wrongdoing either as a systemic flaw or as a personal weakness of the victim—all in an effort to safely evade the reach of the law

### Complaints to Higher Authorities

The Telangana Rice Millers Association has repeatedly brought to the attention of the government and higher authorities their grievances regarding harassment by District Civil Supplies officials and the sudden, intrusive physical inspections being conducted. Representatives of the Rice Millers Association from key districts, such as Nalgonda and Karimnagar, held joint meetings to voice their protests. They strongly condemned the targeting and harassment of millers who are otherwise compliant with all regulations. They issued an ultimatum to the government, stating, "If we continue to be harassed under the guise of inspections despite everything being in order, we will shut down our mills entirely." In their formal representations to higher officials, they noted that authorities have been deliberately delaying the renewal of market licenses for months, solely to extract bribes. They also informed the Minister for Civil Supplies and senior officials that the government has failed to release outstanding Custom Milled Rice (CMR) milling charges in a timely manner, making the operation of the mills a significant financial burden. Furthermore, the Association has firmly demanded an end to the archaic physical inspection method—which requires unloading and counting individual sacks—insisting that the government either cover the additional labor costs incurred by the millers (amounting to ₹ 5–6 lakh) or implement modern digital scanning procedures.

### Strict Government Action

While the Millers' Association continues to lodge complaints regarding harassment, the government—through the CID and the Anti-Corruption Bureau (ACB)—is simultaneously cracking down on a massive corruption network within the Civil Supplies Department. A recent raid by the ACB on the residence of a District Manager (DM) of the Civil Supplies Corporation in Mahabubabad district—which uncovered illicit assets worth over ₹ 100 crore—has exposed the scale at which officials are extorting money from millers. Meanwhile, the CID has arrested approximately 14 millers across the Karimnagar, Nizamabad, and Mulugu districts, following allegations that they diverted fine-quality paddy to the open market and supplied inferior-quality rice to the Food Corporation of India (FCI). Although the Millers' Association has been formally complaining to the government about corruption and unwarranted harassment by officials, the core of the crisis lies in the fact that some field-level officials are exploiting the illicit activities of certain unscrupulous millers as a pretext to harass—and extort money from—honest, law-abiding millers under the guise of enforcing regulations.

### Need for a Grievance Cell

An independent and robust grievance cell is essential to protect honest rice millers from harassment by district-level officials and to ensure accountability within the Civil Supplies Department. Due to flaws in the existing system, millers lack a proper platform to voice their grievances, leading to significant mental stress. Currently, if millers wish to file a complaint, they must submit representations to the Commissioner of Civil Supplies or the Minister; however, this process fails to trigger immediate action against officials at the field level. This grievance cell should operate independently of the Civil Supplies Department and be led by a retired judge or a senior IAS officer, supported by experts in IT and vigilance. An online portal should be established, allowing harassed millers to anonymously report demands for bribes by officials—including the submission of audio or video evidence—without revealing their identities. This would eliminate the fear that officials might block their mill code in retaliation. A primary tool used by officials to extort bribes is the "surprise inspection." Specific regulations must be implemented to govern these inspections: district-level officials must obtain prior digital authorization from the grievance cell or a high-ranking state-level official before conducting any physical inspection of a rice mill. Strong, justifiable reasons for conducting an inspection must be recorded. Officials must wear body-worn cameras during inspections, and the entire inspection process should be either live-streamed or recorded. This will help put an end to practices such as summoning millers to government offices (lodges/guesthouses) to harass or threaten them. Every complaint received from a miller must be examined within 48 to 72 hours, and a preliminary report must be issued. If an investigation by the Grievance Cell reveals that an official intentionally submitted a false inspection report—thereby causing financial loss to a miller—the cell should have the legal authority to recover the amount of such loss directly from the official's salary and compensate the miller. There is a risk that an official, harboring a grudge, might retaliate against a miller who files a complaint by orchestrating inspections or actions through other departments (such as the Electricity Department or the Pollution Control Board). The Grievance Cell should grant a special "protection status" to such complainants, with the authority to issue a stay against any further inspections or raids on the miller's premises until the investigation is concluded. Furthermore, details regarding which mill were visited by a district official on any given day, and what was inspected there, must be recorded in a digital logbook on the grievance portal. If any official repeatedly targets the same mill, the system will automatically issue a 'red alert' to notify higher authorities. Laws alone are not enough to prevent the recurrence of tragic incidents like the suicide that took place in Karimnagar district. The Telangana government must, on a war footing, establish a transparent grievance redressal system—one that instills confidence in business owners while ensuring that officials think twice before acting improperly.

### The Plight of Honest Officials

Amidst the systemic corruption entrenched within the Civil Supplies Department, the situation for honest officials has become truly pathetic, leaving them to fight a lonely battle. Those who refuse to become part of the chain of bribery and insist on adhering to the rules face severe challenges—both internally and openly. The first "punishment" meted out to those who do not bow to the corrupt network is a transfer; they are promptly moved from lucrative districts—where there is high potential for illicit collection—to insignificant or low-priority postings. By subjecting them to three or four transfers a year, there is a deliberate attempt to break their morale. While corrupt officials often form a cohesive clique, an honest officer is left isolated. Subordinate staff—such as Naib Tahsildars, clerks, and Revenue Inspectors (RIs)—acts at the behest of the corrupt, withholding cooperation when it comes to the movement of files or the conduct of inspections. Furthermore, they may conceal critical departmental information or manipulate field-level reports, all in an effort to portray the honest officer as incompetent. Since this corruption is not confined to the district level but extends to certain high-ranking officials at the state level, honest officers at the lower rungs of the hierarchy find themselves under immense pressure from above. Under the pretext that CMR (Custom Milled Rice) procurement targets were not met on time, corrupt elements often target honest officials by issuing them memos or recording poor performance ratings in their annual reports. When an honest official attempts to take action against major millers involved in irregularities, these millers leverage their political influence. They orchestrate calls from ministers or MLAs of the ruling party, pressuring the official to refrain from filing cases or seizing property. If the official refuses to yield, the millers lodge false complaints with higher authorities, triggering investigations against the official. The final weapon in the arsenal of these corrupt syndicates—aimed at breaking the morale of honest individuals—is the filing of 'false cases.' They manipulate the corrupt millers into lodging complaints with the ACB (Anti-Corruption Bureau) or the government, alleging that the official is harassing them simply because they refused to pay bribes. Consequently, the honest official is forced to endure the ordeal of navigating the legal system to clear their name. In truth, remaining honest within this system has become a significant curse. Caught in the crossfire of an unholy nexus between corrupt millers, dishonest officials, and politicians, many upright officers are left feeling deeply disillusioned. While some opt for Voluntary Retirement (VRS) to protect themselves, others—unable to fight against the system—choose to remain silent.

### Coarse 'Grade-A' Rice Supplied to the FCI!

A large-scale diversion scheme, operated by an organized network, lies behind the supply of coarse 'Grade-A' rice—instead of the required fine-variety rice—to the Food Corporation of India (FCI) under the Custom Milling Rice (CMR) process within the Telangana Civil Supplies Department. The cases recently registered and the arrests made by the CID in connection with the 2025-26 Kharif season shed light on how this network functions. The government procures fine-variety paddy from farmers, offering a bonus of Rs. 500 per quintal, and allocates this grain to rice millers with the mandate to mill it into fine-variety rice. Since fine-variety rice is in high demand in the open market, some millers illegally sell the government-allocated fine paddy to private traders or in the open market at higher prices. After selling the fine-variety grain elsewhere, the millers must still fulfill the government-mandated quota (CMR) to the FCI; to do so, they resort to a cheaper, alternative method. They purchase low-cost, coarse 'Grade-A' rice—sourced either from neighboring states (such as Andhra Pradesh, Chhattisgarh, Karnataka, or Odisha) or through the recycling of PDS (ration) rice—in large quantities at a low price. With the complicity of officials, they manipulate records in the Civil Supplies Department's Online Procurement Management System (OPMS). On paper, they falsely claim to have milled fine-variety paddy. Consequently, they illicitly claim the higher milling charges, incentives, and bonuses that the government provides specifically for fine-variety rice. According to the Food Corporation of India (FCI) guidelines, there are precise specifications regarding the length and width of 'Grade-A' rice grains. To avoid detection during laboratory tests at FCI godowns, millers employ specific tactics: they subject the coarse rice to intensive 'high-polishing,' which makes the grains appear white and lustrous, resembling fresh, high-quality rice. In some instances, the stock is manipulated by mixing in rice bran or broken rice. Citing reasons such as an accumulation of stored stock or a failure to meet central procurement targets, some millers—with the help of certain district-level officials—obtain authorization to reclassify 'Grade-A' (fine-quality) rice as 'common' variety before sending it to the Food Corporation of India (FCI). While the consignments are being transported from the mills to FCI godowns, Civil Supplies Quality Control (QC) officials are required to verify the quality standards. However, due to pre-arranged bribery deals, these officials issue fraudulent quality certificates, falsely certifying the inferior, coarse-variety rice as 'fine-quality' rice. A preliminary investigation recently conducted by the CID into 16 rice mills across the Nizamabad, Karimnagar, and Mulugu districts revealed that thousands of metric tons of coarse rice had been misclassified as fine-quality rice. This malpractice has resulted in a loss of crores of rupees to the state exchequer. Following surprise raids and a preliminary inquiry conducted by the Telangana Criminal Investigation Department (CID), it is estimated that the recycling and diversion of government-procured grain across the state has caused a loss of approximately Rs 96 crore to the public exchequer. In connection with this scam, authorities have already arrested approximately 16 rice millers across the Nizamabad, Karimnagar, and Mulugu districts. These 16 rice mills supplied 3,385 metric tonnes of coarse-grain rice under the Custom Milled Rice (CMR) quota, which was designated for fine-grain rice. By using falsified records to claim government-provided bonuses—intended specifically for farmers supplying fine-grain paddy—the millers caused a loss of ₹ 1.69 crore in bonus funds on this specific quantity alone. According to a CID investigation, an additional 45,414 metric tonnes of paddy allocated for milling are currently under scrutiny. This portion carries the risk of imposing an additional financial burden of approximately ₹ 242 crore on the state exchequer in the form of bonus payments. However, the CID noted that the Civil Supplies Department intervened in a timely manner, halting further supplies and thereby temporarily averting further losses. This "fine-grain vs. coarse-grain" substitution scam—facilitated by certain district-level officials who accept bribes—not only subjects honest rice millers to harassment but also results in the loss of hundreds of crores of rupees of public funds from the government exchequer.

### Government Recovery Measures

Following the exposure of the diversion of fine-variety paddy and the Custom Milled Rice (CMR) scam, the Telangana government and senior officials of the Civil Supplies Corporation have initiated stringent legal and financial actions against those involved in the irregularities. Acting on the directives of Chief Minister Revanth Reddy, CID and Vigilance teams have been deployed to take firm action on the ground. Proceedings under the Revenue Recovery (RR) Act have been launched to recover losses from millers who diverted government funds and paddy. Authorities have seized 16 mills found to be involved in the malpractice—including 'Sri Lakshmi Narayana Agro Industries,' which was responsible for the disappearance of 8,755 metric tonnes of paddy valued at Rs 19.59 crore—along with several other mills that violated established regulations. Orders have been issued to immediately freeze the personal and business bank accounts of the accused millers, effectively preventing them from siphoning off funds to foreign locations or other accounts. In coordination with revenue officials, the process of attaching the fixed assets (lands and buildings) of these millers has begun to recover the losses. Beyond the recovery of the rice itself, heavy fines are being imposed for the financial loss caused to the government. It has been decided to recover from the millers the current market value of every quintal of fine-grade paddy that was diverted, along with an additional penalty ranging from 25% to 100%. In addition to recovering ₹ 1.69 crore in bonus funds that were claimed illicitly, all outstanding milling charges owed by the government to these mills have been completely withheld. The 'online procurement' codes of the mills identified as culpable have been permanently blocked, effectively barring them from participating in any future government paddy procurement or milling tenders. Furthermore, the process to cancel the business licenses issued to these mills by the Civil Supplies and Marketing departments has been expedited. The CID has already registered three major criminal cases in the districts of Nizamabad, Karimnagar, and Mulugu, leading to the arrest and remand of 14 to 16 millers. They have been charged under stringent legal provisions, including breach of trust, creation of falsified records, and criminal conspiracy.

### Action against Complicit Officials

The CID is conducting an in-depth investigation into the role of Vigilance and Civil Supplies officials who, under the guise of conducting inspections, stayed at lodges provided by millers, enjoyed lavish feasts, and facilitated illicit activities. It is likely that some district-level Civil Supplies officials will soon face both departmental action and criminal charges. Through these measures, the government is signaling a firm stance: it will not spare either the millers engaging in malpractice or the corrupt officials who abet them. At the same time, it is essential to ensure that this strict enforcement does not lead to the harassment of honest millers; the solution lies in implementing transparent, digital inspection procedures. To this end, the Telangana government is preparing to introduce key digital and technological reforms within the Civil Supplies Department. These initiatives aim to curb corruption by field-level officials during the procurement of paddy and the custom milling of rice, while simultaneously reducing the scope for the harassment of honest millers.

# వైభవంగా హోటల్ వేదశ్రీ ప్రారంభోత్సవం

## ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సహా పలువురు ప్రముఖుల హాజరు






హనుమకొండ, నేటిధాత్రి:
హనుమకొండ నయీంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ వేదశ్రీ ప్రారంభోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై హోటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహ్మద్ అయూబ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్ధం నరేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సుకుమార్ మాదిగ, బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహేందర్, బీజేపీ నాయకుడు అనిల్ కుమార్‌తో పాటు పలువురు జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ హోటల్ వేదశ్రీ మంచి పేరు సంపాదించుకోవాలని, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పలువురు ప్రముఖుల రాకతో హోటల్ ప్రారంభోత్సవం సందడిగా సాగింది.

# నిరుపేద కుటుంబాలకు లక్ష్మినారాయణ ఆర్థిక సాయం

## మృతుల కుటుంబాలకు చెరో రూ.5 వేల అందజేత.. ఇప్ప శంకర్ కుటుంబానికి మరో రూ.5 వేల సాయం

గీసుకొండ నేటిధాత్రి:
నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తూ ప్రముఖ సామాజిక సేవకుడు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మినారాయణ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గీసుకొండకు చెందిన మేకల మోహన్, ఆదివారం మృతిచెందిన మొగిలిచెర్లకు చెందిన ఇప్ప శంకర్ కుటుంబాలకు చెరో రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు లక్ష్మినారాయణ పంపిన ఆర్థిక సాయాన్ని గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఇప్ప శంకర్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన సోషల్ సర్వీస్ టీం మరో రూ.5 వేలు అందించడంతో ఆ కుటుంబానికి మొత్తం రూ.10 వేల సాయం అందింది. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, పసుల సంపత్, కత్తి వెంకటేశ్వర్లు, పోలీసు బాబురావు, గ్రామ మాజీ సర్పంచ్ దౌడు బాబు, మేకల బాబు, యాకూబ్, మొగిలిచెర్ల సొసైటీ మాజీ చైర్మన్ దొంగల



రమేష్, తెలంగాణ జేఏసీ నాయకులు ఆడెపు రమేష్, లెంకలపల్లి శ్రీనివాస్, బిల్లా రవి, గాదం వేణు, బండి కుమారస్వామి, లెంకలపల్లి స్వామి, ఇప్ప శ్రీను, గోపాల్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన లక్ష్మినారాయణను పలువురు అభినందించారు.


నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®
22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
22ND ANNIVERSARY

22వ వసంతాల తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు " దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో
మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ ,
సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని
మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :
Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034


# పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోండి

## నవంబర్ 6లోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి



వరంగల్, నేటిధాత్రి:
వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితా పునఃరూపకల్పన నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సూచించారు. ఇందుకోసం నవంబర్ 6వ తేదీలోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### మూడేళ్ల క్రితం డిగ్రీ పూర్తి చేసి ఉండాలి

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటర్ల జాబితా తయారు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2026 నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించారని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తి చేసిన, సంబంధిత నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న వారు ఓటరు నమోదుకు అర్హులని వివరించారు.

### ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు

అర్హులు https://ceotelangana.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారు ఫారం-18తోపాటు డిగ్రీ సర్టిఫికెట్ ధ్రువీకరించిన ప్రతిని సమర్పించాలని సూచించారు. గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో సంబంధిత సహాయ ఓటరు నమోదు అధికారి లేదా నియమిత అధికారులకు దరఖాస్తులు అందజేయాలన్నారు.

### డిసెంబర్ 30న తుది జాబితా

ముసాయిదా ఓటర్ల జాబితా, తదుపరి ప్రక్రియ అనంతరం 2026 డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గుంతల రోడ్డు గుప్పుమంటున్న దుమ్ము



- ఎనిమిది నెలలుగా నత్తనడకన పనులు..
- బస్సులకూ తప్పని దుమ్ము కష్టాలు. అంబులెన్స్ ప్రయాణానికీ ఇబ్బందులు

పరకాల,నేటిధాత్రి
ప్రధాన రహదారి పనులు అసంపూర్తిగా ఉండటంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరకాల – అంబాల–హనుమకొండ ప్రధాన రహదారి పనులు ఎనిమిది నెలలుగా నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు,స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై గుంతలు,మట్టి పేరుకుపోవడంతో వాహనాలు వెళ్లే సమయంలో పెద్దఎత్తున దుమ్ము వ్యాపిస్తోంది. దీంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో వాహనాలు వెళ్లిన ప్రతిసారీ దుమ్ము గుప్పుమంటోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు,పాదచారులు దుమ్ము కారణంగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించనంతగా దుమ్ము కమ్ముకోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారే పరిస్థితి నెలకొంది. రహదారిపై గుంతలు,ఎగుడుదిగుళ్లు ఉండటంతో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సి వస్తోంది. కొద్దిదూరం ప్రయాణించేందుకే ఎక్కువ సమయం పడుతుండటంతో రోజువారీ రాకపోకలు సాగించే వారు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

### ఎనిమిది నెలలైనా పూర్తికాని పనులు

ప్రధాన రహదారి పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోంది. రహదారి నిర్మాణం పూర్తికాకపోవడంతో ఒకవైపు గుంతలు,మరోవైపు దుమ్ము సమస్య వెంటాడుతోంది. పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో ఈ మార్గంపై ఆధారపడిన గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నిత్యం పనులు,విద్య,వైద్యం,ఇతర అవసరాల కోసం పరకాల,హనుమకొండ వైపు వెళ్లే వారికి రహదారి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది.

### ఆర్టీసీ బస్సులకూ తప్పని తిప్పలు

ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులు సైతం దుమ్ము మధ్యే ప్రయాణించాల్సి వస్తోంది. బస్సులు వెళ్లే సమయంలో పెద్దఎత్తున దుమ్ము ఎగసిపడటంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. రహదారిపై గుంతల కారణంగా బస్సుల ప్రయాణం కూడా సాఫీగా సాగడం లేదు. బస్సుల కోసం రహదారి పక్కన వేచి ఉండే ప్రయాణికులకు దుమ్ము సమస్య మరింత ఇబ్బందికరంగా మారుతోంది. బస్సు వచ్చే సమయంలో దుమ్ము కమ్ముకోవడంతో కొంతసేపు అక్కడ నిలబడలేని పరిస్థితి ఏర్పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు.




### 108 అంబులెన్స్‌లకూ ఇబ్బందులే

అత్యవసర వైద్య సేవల కోసం రాకపోకలు సాగించే 108 అంబులెన్స్‌లకు సైతం ఈ రహదారి పరిస్థితి సమస్యగా మారుతోంది. రోగులను ఆసుపత్రులకు తరలించే సమయంలో గుంతలతో కూడిన మార్గంలో ప్రయాణించడం ఇబ్బందికరంగా ఉంటోంది. అత్యవసర సమయాల్లో రహదారిపై సాఫీగా వెళ్లేందుకు వీలులేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజల రాకపోకలతో పాటు అత్యవసర వైద్య సేవలకు కూడా కీలకమైన ఈ మార్గం పనులు త్వరగా పూర్తిచేయాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

### పక్కనే ఉన్న నివాస ప్రాంతాలకూ దుమ్ము బెడద

రహదారి పక్కనే నివసించే ప్రజలకు దుమ్ము సమస్యగా మారింది. వాహనాలు వెళ్లినప్పుడల్లా ఎగసిపడుతున్న దుమ్ము పరిసర ప్రాంతాల్లో వ్యాపిస్తోంది. దీంతో ఇళ్ల వద్ద ఉండేవారికి,రహదారి వెంట నడిచేవారికి ఇబ్బందులు తప్పడం లేదు. రహదారి నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో తాత్కాలికంగా ఏర్పడిన ఈ పరిస్థితి ఎప్పటికి తొలగుతుందోనని స్థానికులు ఎదురుచూస్తున్నారు. పనులు వేగవంతం చేసి రహదారిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. గ్రామాల మధ్య రాకపోకలకు,ప్రజల రోజువారీ అవసరాలకు కీలకంగా ఉన్న ఈ ప్రధాన రహదారిపై నెలకొన్న పరిస్థితిని అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న పనులను మరింత వేగవంతం చేసి,గుంతలు,దుమ్ము సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

### పంటలపై దుమ్ము.. స్టేజీల వద్ద ఉక్కిరిబిక్కిరి

రహదారిపై వాహనాలు వెళ్లడంతో ఎగసిపడుతున్న దుమ్ము పక్కనే ఉన్న పంట పొలాలపై పేరుకుపోతోంది. దీంతో పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొంటుంది. ఇతర గ్రామాలకు వెళ్లేందుకు బస్సుల కోసం స్టేజీల వద్ద వేచి ఉండే ప్రయాణికులు దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు రాగానే దుమ్ము కమ్మేయడంతో నిలబడలేకపోతున్నాం. ఈ రహదారిపై ప్రయాణం ప్రాణసంకటంగా మారుతోంది. ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.



–ఇనుగాల దిలీప్,కౌకొండ గ్రామస్థుడు

# పట్టభద్రుల ఓటరు నమోదుపై అరూరి రమేష్ సమీక్ష

## నవంబర్ 6లోగా అర్హులంతా నమోదు చేసుకోవాలి



వర్ధన్నపేట, నేటిధాత్రి:
వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. నవంబర్ 6 ఓటరు నమోదుకు చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని కోరారు.
వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 43, 44, 45, 46, 64వ డివిజన్లకు సంబంధించి ఏజీఆర్ గార్డెన్స్‌లో, వర్ధన్నపేట మున్సిపాలిటీ, గ్రామీణ మండల పరిధికి సంబంధించి ఏబీఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. 100 ఓట్ల బాధ్యులు, ముఖ్య నాయకులతో ఓటరు నమోదు పురోగతిపై చర్చించారు.
అర్హులైన పట్టభద్రులను గుర్తించి, కొత్త ఓటర్ల నమోదును పెద్ద సంఖ్యలో చేపట్టాలని సూచించారు. గ్రామాలు, డివిజన్ల వారీగా సమన్వయంతో పనిచేస్తూ ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల భాగస్వామ్యం పెరిగేలా నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.
ఈ సమావేశాల్లో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి మసూద్‌తోపాటు వర్ధన్నపేట మున్సిపాలిటీ, గ్రామీణ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శక్తి యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రానికి చెందిన శక్తి యూత్ ఆధ్వర్యంలో సన్‌రైజ్ హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈశిబిరంలో డాక్టర్ కిరణ్, డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. ఈసందర్భంగా వంద మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. శిబిరంలో సాయికిరణ్, హెల్త్ క్యాంప్ మేనేజర్ కొత్తూరు రాజేందర్, కోఆర్డినేటర్ సతీష్‌తో పాటు శక్తి యూత్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని శక్తియూత్ సభ్యులు ఈసందర్భంగా తెలిపారు.

# ఎస్‌బీఐ గల్లీలో పార్కింగ్ కష్టాలు.. ట్రాఫిక్‌కు అంతరాయం!

**▸▸రోడ్డుపైనే వాహనాల నిలుపుదల.. ఖాతాదారులు,దుకాణదారులకు తప్పని ఇబ్బందులు...**



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని ఎస్‌బీఐ గల్లీలో పార్కింగ్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గల్లీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కు వచ్చే ఖాతాదారులు,పరిసర ప్రాంతాల్లోని దుకాణాలకు వచ్చే వినియోగదారులు తమ ద్విచక్ర వాహనాలను నిలిపేందుకు సరైన స్థలం లేక మెయిన్ రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు.దీంతో రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతూ వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.గల్లీలో బ్యాంకు,దుకాణాలకు నిత్యం ప్రజల రాకపోకలు కొనసాగుతుండటంతో వాహనాల రద్దీ పెరుగుతోంది.ప్రత్యేక పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలు నిలపాల్సిన పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్య మరింత ఇబ్బందికరంగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. పెద్ద బ్యాంకుగా సేవలందిస్తున్న ఎస్‌బీఐ వద్దకు వచ్చే ఖాతాదారులకు పార్కింగ్ సదుపాయం లేకపోవడంపై వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బ్యాంకు అధికారులు,సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి వాహనాల నిలుపుదలకు తగిన స్థలం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.రోడ్డుపై పార్కింగ్‌ను నియంత్రించి,గల్లీలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఓడేడ్ గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**ముత్తారం, నేటిధాత్రి:** ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలోమహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కిషన్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "రామాయణం లాంటి మహాకావ్యాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి ఆశయాలు, ఆయన బోధించిన నైతిక విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వాల్మీకి సంగ పెద్దలు,నాయకులు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంపల్లిలో అంబేద్కర్ యూత్ నూతన కమిటీ నియామకం



**ముత్తారం, నేటిధాత్రి:** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా మంథని రఘు, ఉపాధ్యక్షుడిగా మంథని రమేష్ (పులేందర్), ప్రధాన కార్యదర్శిగా మర్రి భానేష్, కార్యదర్శిగా తాండ్ర సన్నీ, కోశాధికారిగా తాండ్ర శ్రీకాంత్‌ను నియమించారు. గౌరవ అధ్యక్షుడిగా మంథని సతీష్ (నాని) ఎంపికయ్యారు.సోషల్ మీడియా కన్వీనర్‌గా దాసారపు శశికాంత్‌తో పాటు ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా, మరో ఐదుగురిని సలహాదారులుగా నియమించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మమ్మల్ని ఎన్నిక చేసిన యూత్ సభ్యులందరికి ధన్యవాదములు జయంతి వేడుకలకే కాకుండా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో సాగుతామని తెలిపారు

# మానేరు నదిలో ప్రాణాలు కాపాడిన ఈశ్వర్‌కు ఘన సన్మానం



**ముత్తారం, నేటిధాత్రి:** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని మానేరు నదిలో మునిగిపోతున్న శృతిని తన ప్రాణాలకు తెగించి కాపాడిన ఓగులవేని ఈశ్వర్‌ను గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సకాలంలో స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించడంలో ఈశ్వర్ చూపిన ధైర్యసాహసాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన పంచాయతీ కార్యదర్శి శనిగారపు జైపాల్‌కు నివాళులర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. –

# ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా.



**నడిగూడెం, నేటిధాత్రి:** కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారి ఆదేశానుసారం నడిగూడెం బృందావనపురం వేణుగో పాలపురంచెన్నకేశవపురం కరివిరాల గ్రామాలలో నడిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగులకు యువతకు మాయమాటలు చెప్పి అలవి గాని హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వాన్ని నిలదీస్తే ఎంట్రీన్ తాగి చావండి ఇంజనీరింగ్ చేసిన వారికి ఇంగ్లీషులో లెటర్ రాయడం రాదు యువత తప్పుడు దోవలో నడుస్తుంది అని ఎద్దేవా చేస్తూ హేళన చేస్తూ తీవ్ర అవమానాలకు గురి చేస్తుందని రైతులను మహిళలను యువతను అన్ని రంగాల వారిని మోసం చేసి తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఎక్కువ మొత్తంలో చేసి ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు గార్లపాటి శ్రీనివాసరెడ్డి మారుతి ఉపేందర్ కూరాకుల కృష్ణమూర్తి గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్ కాసాను ఉపేందర్ బి వెంకన్న విజయ్ బాబు సురేందర్ రెడ్డి సీనియర్ నాయకులు పోటు ప్రసాద్ కొల్లు పాపారావు జలీల్ కాసాని సతీష్ దున్న ప్రవీణ్ లక్ష్మీనరసింహారెడ్డి కృష్ణారెడ్డి పిచ్చయ్య మారుతి ప్రసాద్ మేకల వీరబాబు శివ కృష్ణ సుదీప్ జానీ పాషా సైదారావు తదితరులు పాల్గొన్నారు

# చెరువుల పరిరక్షణలో అదే నిర్లక్ష్యం



**▸▸చెరువు ...పట్టింపు కరువు...**

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో చెరువుల పరిరక్షణలో అదే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు పట్టిం చుకునే నాథుడే లేడా! గ్రామాలకు త్రాగునీరు అందించి భూగర్భ జలాలు పెంచడంలో ప్రధానమైన చెరువులు ఈ సంవత్సరం నిండక వెలవలబోతున్నా యి. ఎటు చూసినా బీడు భూములు భూతల్లి పచ్చ దనం లేక వెలవెల పోతుంది మరమ్మత్తుల విషయంలో జాప్యం జరగడంలో కట్ట వెంబడి చెట్ల పొదలు దారి లేక ప్రజలు నానా ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు మర మ్మత్తులు చేయాల్సిన ప్రధాన చెరువులు మండ లంలోని తాళ్లకుంట దేవుని చెరువు నాగసముద్రం చెరువుల పరిరక్షణలో అదే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు ఇప్పటికైనా స్థానిక అధికారులు స్పందిం చి చెరువులపై ఉన్న సమ స్యలు వెంటనే పరిరక్షిం చాలని ప్రజలు కోరుతు న్నారు.

**▸▸గ్రామానికి చెరువు జీవ నాధారం....** మనిషికి నీరు ప్రాణాధారం గ్రామానికి చెరువు జీవ నాధారం చెరువుల పున రుద్ధరణ అంటే కరువు పై పోరాటం చెరువుల పున రుద్ధరణ అంటే రైతు ఆత్మహత్యలు ఆపడం చెరువుల పునరుద్ధరణ నీటి లభ్యత పెరుగుతుంది ఇది పరోక్షంగా వ్యవసాయానికి ఉపయోగపడుతుంది గ్రామంలోని ప్రజలు చెరువు నిండా నీళ్లు ఉంటే భూగర్భ జలాలకు వృద్ధి చెందడంలో ముఖ్యపాత్ర వహిస్తుంది.

**▸▸ఎన్ లినో ప్రభావం వల్ల ప్రజలపై పెనుభారం....** ఎన్ లినో ప్రభావం వల్ల ప్రజలపై భారం పడనుంది ప్రభుత్వ స్పందించి రానున్న కొన్ని నెలల పాటు ఎన్ లినో ప్రభావం అధికంగా ఉండడం వల్ల ప్రజలు భయాందోళన చెందుతు న్నారు. ప్రభుత్వ స్పందించి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

# వృద్ధురాలికి ఎస్సై వీరభద్రరావు చేయూత



**ఎస్సై మానవతా దృక్పథంపై గ్రామస్థుల హర్షం...**

**పరకాల, నేటిధాత్రి:** పరకాల నియోజకవర్గం దామెర మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రోడ్డుపక్కన ఉన్న వృద్ధురాలిని గమనించిన దామెర ఎస్సై ఈ.వీరభద్రరావు,మరుసటి రోజు ఆమె వివరాలు తెలుసుకుని అండగా నిలిచారు.వృద్ధురాలికి బెడ్‌షీట్లు,టవల్స్,పండ్లు,నిత్యావసర వస్తువులతో పాటు రూ.3,000 నగదు అందజేశారు.వైద్య చికిత్సకు అవసరమైన సహాయం కూడా అందిస్తానని హామీ ఇచ్చారు.ఎస్సై మానవతా దృక్పథంపై గ్రామస్థులు,మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధం

**అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**



**వర్ధన్నపేట, నేటిధాత్రి:** రానున్న పట్టభద్రుల ఎలక్షన్స్ లో గెలుపే లక్ష్యమని బర్ల సతీష్ గారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ముఖ్యంగా వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన పట్టభద్రులు ఓటరు నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన పత్రాలతో నవంబర్ 6వ తేదీ నాటికీ దరఖాస్తు చేసుకోవాలి. గ్రామాలు, మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువతకు మరియు పట్టభద్రులకు నమోదు ప్రక్రియపై పూర్తి సమాచారం అందించాలన్నారు . ముక్యంగా గ్రామాల్లో డివిజన్లల్లో పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు చురుగ్గా పని చేస్తూ ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ దరఖాస్తుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలి. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కుకు దూరం కాకుండా సంబంధిత అధికారులు కూడా ప్రత్యేక దృష్టి సారించాలి అని అన్నారు ప్రతి పట్టభద్రుడు ప్రజాస్వామ్య బలోపేతానికి మరియు రాజ్యాంగం కల్పించిన హక్కును తన బాధ్యత నిర్వర్తించాలి అని విజ్ఞప్తి చేసారు బర్ల సతీష్ చెన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు

# బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సదస్సు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్లు విద్యార్థిని విద్యార్థులకు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ – షేర్ ఎన్జీవో ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారిన బాలికల పైన అమానుష్యపు ఆగడాలు ఆగడం లేదని నిత్యం ఏదో ఒకచోట బాల్యవివాహాలు ఇప్పటికీ జరుగుతున్నాయని బాలికల యొక్క భవిష్యత్తుకు ఆటంకం కలిగించే అంశాలలో బాల్య వివాహం ప్రధాన పాత్ర పోషిస్తుందని వారి యొక్క ఎదుగుదలకు అభ్యున్నతికి ఆటంకం కలిగించే అంశాలపై నిత్యం అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని బాల్యవివాహాల చట్టం 2006 ప్రకారం శిక్షలు ఏ విధంగా ఉంటాయో గ్రామస్థాయిలలో కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో భరోసా నుండి రమాదేవి, రమ్య తులసి షేర్ జేఆర్సి సోషల్ మొగలైజర్ స్వప్నం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు కుటుంబానికి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరామర్శ




**ముత్తారం, నేటిధాత్రి:** వైనాల రాజు గారి తండ్రి సాంబయ్య అకాల మరణం చేయడం వల్ల కమాన్పూర్ మండలానికి సంబంధించిన వైనాల రాజు కుటుంబ సభ్యులను ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శీను బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజన్న ముత్తారం సింగిల్ విండో అధ్యక్షులు యాదగిరి రావు ముత్తారం మండలం మైనార్టీ శాఖ అధ్యక్షులు వాజిద్ పాషా వెన్నెల రాజు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపినారు

# భూముల రీ-సర్వే పరిశీలించిన ఆర్డీఓ వెంకన్న



**పరకాల, నేటిధాత్రి:** కామారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను పరకాల ఆర్డీఓ డి.ఎస్.వెంకన్న సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామ సరిహద్దులు,సర్వే వివరాలు,ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా,సమన్వయంతో రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.సర్వే విజయవంతానికి రైతులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరకాల తహసీల్దార్ టి.విజయలక్ష్మి,మండల సర్వేయర్ విజయ్ కుమార్,అదనపు గిర్దావర్ ఖయ్యూం,సర్వే సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో 9 అర్జీల స్వీకరణ....** అనంతరం పరకాల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 9 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల పాత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**పరకాల, నేటిధాత్రి:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్,పరకాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు సమాజంలో పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరకాల సీఐ ఏ.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే పటిష్టమైన ప్రణాళికతో లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేలా పలు సూచనలు చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.మల్లయ్య,కెరీర్ గైడెన్స్ సెల్ విభాగాధిపతి డాక్టర్ అశోక్ అలీషాల,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణతో పాటు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అధికారులు సిబ్బంది మీ ప్రామాణ యాప్‌లో నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ.**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా మీ ప్రమాణం యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం మీ ప్రమాణం యాప్‌లో నమోదుపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు కేవలం 19 శాఖల అధికారులు మాత్రమే మీ ప్రమాణం యాప్‌లో నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కూడా ఎలాంటి జాప్యం చేయకుండా యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. మీ ప్రమాణం యాప్ ద్వారా హాజరు నమోదును పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. కాబట్టి జిల్లాలోని అన్ని శాఖలు ఈ ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మీ ప్రమాణం యాప్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు, సలహాలు లేదా సూచనలు ఉంటే జిల్లా నోడల్ అధికారి, ఈడీఎం శ్రీకాంత్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఈడీఎం శ్రీకాంత్ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రపు శంకర్ గౌడ్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీలో చేరిక



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండలం అంకుశాపూర్ గ్రామం నవ చైతన్య యూత్ గ్రామ మాజీ అధ్యక్షుడు గుర్రపు శంకర్ గౌడ్ ను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ టేకుమట్ల మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ చేరిక టేకుపట్ల మండల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించడాని ఉపయోగపడుతుందని అన్నారు శంకర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో సిపిఐ ఎంఎల్ రాజకీయాలు నచ్చి పార్టీలోచేరుతున్నాను పార్టీ రాజ్యాంగానికి కట్టుబడి పార్టీ ఇచ్చే పిలుపులకు కార్యక్రమాలకు ఆందోళనలో ప్రచారంలో పాల్గొంటానని అన్నారు

# శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు

**▸▸అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి...**



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసింది.

ఈ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానంలో చేపట్టనున్న అభివృద్ధి పనులతో ఆలయ ప్రాంగణం మరింత అభివృద్ధి చెందనుంది.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులు వినియోగించనున్నారు.శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక భక్తులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆలయ అభివృద్ధి పనులు పూర్తయితే దేవస్థానానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం అందుబాటులోకి రానుంది.

# ముదిరాజ్‌లను బీసీ--ఏలో చేర్చే ప్రతిపాదనను పునఃపరిశీలించాలి

▸▸ఆర్‌డీఓ ఉమారాణికి గంగపుత్ర బెస్త సంఘం వినతిపత్రం...



**నర్సంపేట, నేటిధాత్రి:** ముదిరాజ్ కులాన్ని బీసీ–డీ నుంచి బీసీ–ఏ జాబితాలోకి మార్చే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే పునఃపరిశీలించాలని నర్సంపేట పట్టణ, వరంగల్ జిల్లా గంగపుత్ర బెస్త సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నర్సంపేట ఆర్‌డీఓ కార్యాలయంలో డివిజన్ రెవిన్యూ అధికారిని ఉమారాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగపుత్ర బెస్త సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. ఇప్పటికే బీసీ--ఏ వర్గంలో అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నాయని, ముదిరాజ్‌లను కూడా ఈ జాబితాలో చేరిస్తే బీసీ--ఏలోని పేద, వెనుకబడిన కులాల హక్కులు, అవకాశాలకు తీవ్ర భంగం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ--ఏ వర్గంలో ఉన్న అత్యంత వెనుకబడిన కులాల హక్కులను, ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర బెస్త సంఘం నాయకులు ఎర్రబోయిన కిషన్, అంకాల మల్లికార్జున్, జీజుల సాగర్, గుంటి కిషన్, పూస యాకంబ్రం, మేదరబోయిన సత్యనారాయణ, అంకాల సుదర్శన్, పెద్దపెల్లి కేదారి, చింతల టార్జన్, సంద్రగిరి దుర్గస్వామి, సందిరి ప్రశాంత్, చింతల విజయ్, బయ్య వీరాస్వామి, పెద్దపెల్లి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, అంకాల సాంబయ్య, ఎర్రబోయిన రాజశేఖర్, మేదరబోయిన శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, అంకాల కృష్ణ, చెన్నబోయిన విట్టల్, అంకాల నరేష్, అంకాల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల చైతన్యమే టీఆర్‌పీ లక్ష్యం - మొగుళ్లపల్లిలో జెండా గద్దె ఆవిష్కరించిన రవి పటేల్:

ప్రతి గ్రామంలో టీఆర్‌పీ జెండా ఎగురవేస్తాం – తీన్మార్ మల్లన్న పాదయాత్రకు బ్రహ్మరథం పడతాం



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) జెండా గద్దెను జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజకీయ రాజ్యాధికారం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఆధిపత్య రాజకీయాలకు వ్యతిరేకంగా బహుజనులను చైతన్యం చేస్తామన్నారు. మొగుళ్లపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో జెండా గద్దెలు, గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేస్తామని, టీఆర్‌పీ అధినేత తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార పాదయాత్రకు ఘన స్వాగతం పలుకుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గందు కరుణాకర్, పింగిడి శంకరయ్య, జినుకల శ్రీను, మామిడి శ్రీకాంత్, సామల చంద్రశేఖర్, మదే సంతోష్, వైద్య లక్ష్మణ్, మండల నాయకులు గుణికంటి విష్ణు, ఇటుకల ప్రకాష్, రాజేందర్, లక్ష్మణ్, ఇటుకల రాధిక, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన సామాజిక సేవకుడు లక్ష్మినారాయణ

▸▸గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ఆధ్వర్యంలో నగదు అందజేత..



**గీసుకొండ, నేటిధాత్రి:** అపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి పలువురికి ఆదర్శంగా నిలిచారు ప్రముఖ సామాజిక సేవకుడు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మినారాయణ. ఇటీవల అనారోగ్యంతో మరణించిన గీసుకొండ గ్రామానికి చెందిన మేకల మోహన్, ఆదివారం మృతి చెందిన మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఇప్ప శంకర్ ల కుటుంబాల దుస్థితిపై ఆయన మానవత్వంతో స్పందించారు. ఈ రెండు బాధిత కుటుంబాలకు ఆయన రూ.5,000 చొప్పున ఆర్థిక సాయం ప్రకటించగా, గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు బాధితుల ఇళ్లకు వెళ్లి ఆ నగదును అందజేశారు. అదేవిధంగా ఇప్ప శంకర్ కుటుంబ అత్యంత దీనస్థితిని గమనించిన గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు అదనంగా మరో రూ.5,000 కలిపి, మొత్తంగా ఆ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పెగళ్ళపాటి లక్ష్మినారాయణ చూపిన ఉదారతను, వారి సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, పసుల సంపత్, కత్తి వెంకటేశ్వర్లు, పోలీసు బాబురావుతో పాటు గీసుకొండ మాజీ సర్పంచ్ దౌడు బాబు, మేకల బాబు, యాకూబ్, మొగిలిచర్ల సొసైటీ మాజీ చైర్మన్ దొంగల రమేష్, తెలంగాణ జేఏసీ నాయకులు ఆడెపు రమేష్, లెంకలపల్లి శ్రీనివాస్, బిల్లా రవి, గాదం వేణు, బండి కుమారస్వామి, లెంకలపల్లి స్వామి, ఇప్ప శ్రీను, గోపాల్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

▸▸రూ.40 కోట్ల బిల్లుల కోసం ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం.!

▸▸30 వేల మందితో కలిసి పోరాటం చేస్తా..!




**జడ్చర్ల, నేటిధాత్రి:** జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు మంజూరు కావడం లేదంటూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించిన సుమారు రూ.40 కోట్ల బిల్లుల మంజూరుపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే 30 వేల మందితో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. "నేను చనిపోతానంటేనే బిల్లులు వస్తాయంటే.. చావడానికైనా సిద్ధం. నా చావుకు రూ.40 కోట్లు విలువనా? లేక నేను బతికి ఉండాలా? అనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలి" అని అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యానించారు. తన ప్రాణం విలువ ముఖ్యమా? రూ.40 కోట్ల బిల్లులా? అన్నది ప్రభుత్వం తేల్చుకోవాలని అన్నారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయకపోతే ప్రజలతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న తనకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని, బిల్లుల మంజూరుపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. సొంత పార్టీపై వ్యాఖ్యలు చేయడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సంచలనం రేపింది.

# గణపురం గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షులుగా మంద రవి గౌడ్, ఉపాధ్యక్షులుగా మచ్చిక శంకర్ గౌడ్, డైరెక్టర్లుగా ఉయ్యాల బిక్షపతి గౌడ్, ఆరెల్లి కుమారస్వామి గౌడ్, మాదాసు అర్జున్ గౌడ్, దిండు ప్రకాష్ గౌడ్, పల్లె మల్లేష్ గౌడ్, మంద అశోక్, గుర్రం నరసింహస్వామి గౌడ్, తదితరులు ఎన్నికయ్యారు. సంవత్సర కాలం పాటు నూతన కమిటీ పాలకవర్గంలో కొనసాగుతుంది. ఎన్నికైన నూతన కమిటీకి గౌడ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యత్వ కార్డు అందుకున్న అడ్వకేట్, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

▸▸బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సురేందర్ గౌడ్ చేతుల మీదుగా సభ్యత్వ కార్డు స్వీకరణ....



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్‌లో అడ్వకేట్, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి సభ్యత్వ కార్డును స్వీకరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అడ్వకేట్ సురేందర్ గౌడ్ చేతుల మీదుగా ఆమె సభ్యత్వ కార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్‌కు సంబంధించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సురేందర్ గౌడ్ సమక్షంలో బొబ్బ నవత రెడ్డి సభ్యత్వ కార్డును స్వీకరించడం కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది. న్యాయవాద వృత్తిలో బార్ అసోసియేషన్ సభ్యత్వం కీలకమైన భాగంగా ఉంటుంది. న్యాయవాదుల మధ్య పరస్పర పరిచయాలు, సమన్వయం, వృత్తిపరమైన సంబంధాల బలోపేతానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయి. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ గోవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అడ్వకేట్ సురేందర్ గౌడ్ చేతుల మీదుగా బొబ్బ నవత రెడ్డి సభ్యత్వ కార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు చిందం శ్రీకాంత్ యాదవ్, శివ, వంశీ, వరలక్ష్మి, శరత్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదుల పాల్గొనడం ద్వారా సభ్యత్వ కార్యక్రమానికి ప్రాధాన్యత చేకూరింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పరస్పరం పాల్గొని కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

# కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



▸▸రామాయణ మహాకావ్య రచయిత మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం: చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్...

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ (ఓఎం) చిట్టాప్రగధ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి సంస్కృతంలో ఆదికావ్యమైన రామాయణాన్ని రచించి, ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, త్యాగం, కర్తవ్యనిష్ఠ వంటి ఉన్నతమైన విలువలను అందించారని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన రచించిన రామాయణం తరతరాలకు నైతిక విలువలను బోధిస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని వివరించారు. మహర్షి వాల్మీకి బోధనలు మానవతా విలువలను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సద్భావన, ధర్మబద్ధమైన జీవన విధానానికి ప్రేరణనిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొంది, తమ విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలకు చెందిన సూపరింటెండింగ్ ఇంజనీర్లు, మహిళా ఉద్యోగులు, ఇంజనీర్లు, వివిధ యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు, ఆర్టిజన్ కార్మికులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి ఆశయాలను స్మరించుకుంటూ ఆయన చూపిన ధర్మమార్గంలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు.

# గుడిబండలో ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ జెడ్పి సీఈవో శిరీష




**కోదాడ, నేటిధాత్రి:** గుడిబండ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న విబీజీ రాంజీ ఉపాధి హామీ పనులను సోమవారం జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెడ్పి (సీఈవో) శిరీష విస్తృతంగా సామాజిక తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాలను రికార్డులను పరిశీలించారు. ఉపాధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిబంధన ప్రకారం కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కోదాడ ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్, ఎంపీఓ రాంబాబు, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, ఫీల్డ్ ఆఫీసర్ బిక్షం మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు



**పరకాల, నేటిధాత్రి:** వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు జెమిని, బొచ్చు అనంతరావు, పరకాల రూరల్ క్లస్టర్ ఇన్‌చార్జి ఇనుముల రాము కోరారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తూ పట్టణంలోని ప్రతి వార్డులో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పైప్ లైన్ వేశారు... ప్యాచ్ వర్క్ మరిచారు!

▸▸హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్‌కు వినతిపత్రం అందించిన నాయకుడు ఆంజనేయులు సాగర్...

▸▸రోడ్డుపై నిలుస్తున్న డ్రైనేజీ నీరు, వాహనదారుల అవస్థలు...



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ కాలనీలో అభివృద్ధి పనుల పేరిట అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం స్థానిక ప్రజలకు శాపంగా మారింది. కాలనీలో కొన్ని నెలల క్రితం డ్రైనేజీ పైప్‌లైన్ మార్పు పనులు చేపట్టినప్పటికీ, ఆ తర్వాత చేయాల్సిన రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను గాలికి వదిలేశారు. దీంతో అరకొరగా మిగిలిపోయిన గోతుల కారణంగా కాలనీవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నీరు పొంగిపొర్లిన ప్రతిసారీ రోడ్డుపైనే నిలిచిపోతుండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై కాలనీవాసులు అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులపై తక్షణమే స్పందించిన ఆంజనేయులు సాగర్ ఈరోజు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (ఎవీఔాది) మేనేజర్ విక్రమ్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న ప్యాచ్ వర్క్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజల రవాణా ఇబ్బందులను వెంటనే తొలగించాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన మేనేజర్ విక్రమ్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను పరిశీలించి త్వరలోనే ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధిక్ నగర్ కాలనీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సదర్ రాము, రాజేందర్ రెడ్డి, రోహిత్ సాగర్, యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డు సమస్యలు పరిష్కరించాలి




▸▸ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వార్డు నివాసి మాదాసి ప్రవీణ్...

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పురపాలక పరిధిలోని 22వ వార్డులో పేరుకుపోయిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించి, వార్డును అభివృద్ధి చేయాలని కోరుతూ స్థానిక నివాసి ప్రవీణ్ మాదాసి సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 22వ వార్డులోని కుమ్మరి కుంట పార్కును మోడల్ పార్కుగా అభివృద్ధి చేయాలని, అలాగే స్థానిక శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని మోడలైజ్ చేయాలని కోరారు. గుడికి ఇరువైపులా ఉన్న కాలనీలలో రోడ్లు, మురుగు కాలువలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఇళ్ల ముందుకు మురుగునీరు చేరి దోమల వ్యాప్తితో రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలని పురపాలక అధికారులు, జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ప్రజావాణిలో సమర్పించిన అర్జీపై స్పందించి మున్సిపల్ అధికారులు త్వరితగతిన నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించాలి




▸▸జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశాలు

**వనపర్తి, నేటిధాత్రి:** సోమవారం నాడు వనపర్తి జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ సీఎం ప్రజావాణి నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి సహదేవ్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు వినతి పత్రాలు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశాలు ఇస్తూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపిం చాలని ఆన్లైన్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు ను 30 రోజులలోపు పరిష్కరించాలని ఆదేశించారు ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని అధికారులకు సూచించారు పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప అధికారులు తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని . సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చి పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, జిల్లా అధికారులు కలెక్టర్ ప్రజావాణిలో సమయపాలన పాటిస్తూ పాల్గొన లాని అధికారులను కోరారు

# సాగుభూమి సంరక్షణ అవగాహన కార్యక్రమం




▸▸మండల వ్యవసాయ అధికారి మార్క ప్రియ దర్శిని

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సమావేశాలు నిర్వ హించారు. అక్టోబర్ 22 నుండి నవంబర్ 30 వరకు నిర్వహి స్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారుఅధికారి మాట్లాడుతూ రైతులకు పంటలను అందించే నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత తెలిపారు. నేల సారాన్ని పరిరక్షించడం, సేంద్రియ ఎరువులు పచ్చి రొట్ట ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని వివరించారు.

▸▸పంటల ఎంపికలో జాగ్రత్త వహించాలి....

రాబోయే రబీ సీజన్‌లో ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా, శనగ, మినుములు, పెసర్లు వంటి రబీ పప్పుధాన్య పంటలతో పాటు వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనవసరమైన సాగు ద్వారా నీటి వనరులపై ఒత్తిడి పెంచ కుండా, అందుబాటులో ఉన్న నీటిని ముఖ్యంగా తాగునీటి అవసరాల కోసం సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, సాగునీటి లభ్యతపై స్పష్టత లేకుండా అధిక పెట్టు బడులతో కూడిన పంటల సాగుకు ముందుకు వెళ్లవద్దని సూచించారు. రైతులు పంటల ఎంపికలో ముం దస్తు ప్రణాళికతో వ్యవ హరించి, అనవసర పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి పొదుపు, సాగుభూమి సంరక్షణ, తక్కువ నీటితో సాగు చేయగల పంటల ప్రోత్సాహం ద్వారా స్థిరమైన వ్యవసాయాన్ని సాధించాలని మండల వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలతో పాటు విలువైన నీటి వనరులను అందించేందుకు ప్రతి రైతు సాగుభూమి సంరక్షణలో భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అక్షర, శైలజ, పూజ, రైతులు అధిక మొత్తంలో పాల్గొన్నారు



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు




# ఆహ్వానం

పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# కాఫీతో గుండెకు రక్ష



మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

# ఆరోగ్యమే మహాభాగ్యం..

## ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 10 అలవాట్లు తప్పనిసరి



నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

### మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

### సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# వేసవిలో మునగాకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు.. తెలిస్తే అస్సలు వదలరు

ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా మునగ కాయలను మనం ఎంతో ఇష్టంగా తింటాం. కానీ, మునగాకులోని ఆరోగ్య రహస్యాలను చాలా మంది పట్టించుకోరు. మునగాకు వేసవి కాలంలో శరీరానికి ఒక వరప్రసాదం లాంటిది. ఎండల వేడిని తట్టుకోవడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మునగ ఆకు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం.

### 1. శరీరానికి చలవ:

మునగాకులో సహజసిద్ధమైన చలవ చేసే గుణాలు మెండుగా ఉన్నాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది.

### 2. శక్తినిచ్చే పవర్‌హౌస్:

వేసవిలో అధిక చెమట వల్ల మనం త్వరగా అలసిపోతాం. మునగాకులో ఉండే ఐరన్, క్యాల్షియం, విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసాన్ని తగ్గించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

### 3. రోగనిరోధక శక్తి పెంపు:

వేసవిలో ఆహారం త్వరగా పాడవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. మునగాకులో ఉండే విటమిన్-సి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది.

### 4. జీర్ణక్రియ మెరుగుపడుతుంది:

మునగ ఆకులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది వేసవిలో వచ్చే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

### 5. చర్మ సౌందర్య:

ఎండ వల్ల చర్మం కమిలిపోవడం సహజం. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, చర్మం ప్రకాశవంతంగా ఉండేలా చేస్తాయి.

### 6. మునగాకుతో విటమిన్ సి:

విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలు అంటే నిమ్మకాయ, ఉసిరికాయ, నారింజ వంటి పండ్లతో మునగాకు కలిపి తీసుకుంటే చాలా మంచిది. మునగాకు పొడి చేసుకొని అందులో కాసింత నిమ్మరసం కలుపుకొని తీసుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.

### 7. మిరియాలతో మునగాకు:

మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. మునగాకుతో మిరియాలు కలిపి తీసుకుంటే న్యూట్రియెంట్స్ రెట్టింపవుతాయి. పొడిగా చేసుకొనేటప్పుడు అందులో కొన్ని మిరియాలు కలుపుకుంటే బాగుంటుంది.

### మునగ ఆకును ఎలా తీసుకోవాలి?

వారానికి రెండు సార్లు పప్పులో కానీ, ఇతర కూరల్లో మునగాకు వేసుకొని తింటే మంచిది.

ఎండబెట్టిన ఆకును పొడి చేసి మజ్జిగలో కలుపుకుని తాగితే వేసవి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

పరగడుపున మునగ ఆకుల డికాషన్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది



గమనిక: ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివిధ వనరుల ఆధారంగా పాఠకులకు అందించడం జరుగుతోంది. ఈ సమాచారాన్ని నేటిధాత్రి స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.

# వెల్లుల్లితో ఎన్ని లాభాలో.. విరిగిన ఎముకలతో సహా..

ఏ మహామూలిక గుండెజబ్బులకు గొప్ప ఔషధమో, కుష్ఠ సహా అన్ని చర్మవ్యాధులకు నివారకమో, పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటికీ ఉపశమనమో... విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగిస్తుందో, సంతానాన్నిస్తుందో లైంగిక సమర్థతని పెంచుతుందో ఆ మహౌషధి... వెల్లుల్లికి దణ్ణాలు.

### ఇమ్యూనిటీ బూస్టర్ వెల్లుల్లి

కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉంది. వెల్లుల్లి ఆయుష్షును పెంచుతుంది, ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాల వల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమా నం అన్నది! జీవశక్తినిచ్చే రెజువెనేటర్ వెల్లుల్లి.

వెల్లుల్లి నోటిదుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది.



కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బల పడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది. మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది.

పాలలో ఉడికించిన వెల్లుల్లి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాస సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బసం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి.

### ఔషధంలా తినాలి!

వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. రోజుకు రెండు రెబ్బలు ఎక్కువలో ఎక్కువ మోతాదుఅంతకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. బీ-కాంప్లెక్స్ మాత్ర రోజుకొక్కటి వేసుకుంటే బలం. అంతకన్నా ఎక్కువ మింగితే ఎలా ప్రమాదకరమో, అలాగే వెల్లుల్లి అతిగా తింటే గుండె, చర్మం, నరాలు, సంతాన యోగ్యత, లైంగిక సామర్థ్యానికి హాని కలిగించవచ్చు.

ఒక మనిషికి రోజుకు 1-2 రెబ్బల వెల్లుల్లి ఎక్కువలో ఎక్కువ మోతాదు. అంతకన్నా ఎక్కువగా తినవద్దనే సూచన! వంటకాల్లో వెల్లుల్లి తిననివారు భోంచేశాక 1-2 రెబ్బలు పొట్టు వలిచి, నమలకుండా మింగేయవచ్చు!

### అమృతమే కానీ...

దేవతల అమృతం భూమిపై చింది వెల్లుల్లి మొలిచిందని ఐతిహ్యం. అది అశుభ్రమైన చోట పడటాన దానికి దుర్వాసన ఏర్పడిందని కథ. సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఉగ్రగంధి. మాంసంలోని దుర్వాసన తొలగించేందుకు ఉపయోగపడ్తుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి, శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాడరు. "వెల్లుల్లిం దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా" అంటూ వెల్లుల్లి వేసి వండిన తెలికిపిండిని విధవరాలు వడ్డిస్తుంటే తినాల్సి వచ్చిన దౌర్భాగ్యానికి బాధపడ్డాడు శ్రీనాథుడు.

నేటి కాలంలో విచిత్రంగా వెల్లుల్లి వాడకం మితిమీరింది. ఆఖరికి ఇడ్లీచట్నీలో కూడా వెల్లుల్లి కలిపేస్తున్నారు. రేపు ఇడ్లీలో వెల్లుల్లి కలిపినా ఆశ్చర్యం లేదు. అవధులు దాటిన వేలంవెర్రి ప్రమాదకరం. వెల్లుల్లి అతిగా తిన్న వ్యక్తుల శరీరం నుంచి వెలువడే గవులుకంపు ఇతరులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. పౌర సంబంధమైన వృత్తుల్లో ఉన్నవారి కెరీర్‌ని కూడా అది దెబ్బతీస్తుంది.

వెల్లుల్లి మొదట ఔషధ ద్రవ్యమే! వంటిల్లు వెల్లుల్లికి సొంతిల్లు కాదు! 4,500 సంవత్సరాల క్రితం ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణ కాలంలో కార్మికులంతా బలం, ఆరోగ్యం కోసం వెల్లుల్లి తప్పనిసరిగా తినాలని ఒక రాజాజ్ఞ ఉండేదట! అలా వంట గదిలోకి ప్రవేశించింది వెల్లుల్లి. ఆహార పదార్థాల్లో అత్యవసరం అయితేనే వెల్లుల్లిని చేర్చండి. కమ్మగా ఉండే వంటకాల సహజ పరిమళాన్ని వెల్లుల్లి కమ్మేస్తుంది. ఏ కూరతిన్నా వెల్లుల్లి రుచే! అందువలన కూర గాయల సహజ పరిమళాన్ని, రుచిని ఆస్వాదిం చలేకపోతున్నాం! అతి సర్వత్రా వర్జయేత్ కదా!

– డా. జి వి పూర్ణచందు, 9440172642

# పురుషుల కన్నా మహిళలకు నిద్ర కాస్త ఎక్కువ అవసరం.. ఎందుకంటే..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

### మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

### సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.










# మిల్లర్ల ఆవేదన..

# అధికారుల అరాచకం

## అవినీతి కోరల్లో కష్టం మిల్లింగ్ వ్యవస్థ?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



మొదటి పేజీ తరువాయి

### ప్రభుత్వ కఠిన చర్యలు

మిల్లర్ల అసోసియేషన్ వేధింపులపై ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, మరోవైపు ప్రభుత్వం కూడా పౌరసరఫరాల శాఖలో భారీ అవినీతి నెట్‌వర్క్ పై సీఐడీ మరియు ఏసీబీ లతో ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ (డీఎం) ఇళ్లపై ఏసీబీ దాడులు జరగ్గా రూ. 100 కోట్లకు పైగా అక్రమాస్తులు బయటపడటం, మిల్లర్ల నుండి అధికారులుఏ స్థాయిలో వసూళ్లకు పాల్పడుతున్నారో నిరూపించింది. అదే సమయంలో, కొంతమంది మిల్లర్లు సన్న రకం ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లోకి దారి మళ్లించి, ఎఫ్?సీఐ కి తక్కువ రకం బియ్యాన్ని సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై కరీంనగర్, నిజామాబాద్, ములుగు జిల్లాల్లో దాదాపు 14 మంది మిల్లర్లను సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. మిల్లర్ల అసోసియేషన్ అధికారుల అవినీతిపై, అనవసర వేధింపులపై ప్రభుత్వానికి అధికారికంగా ఫిర్యాదులు చేస్తూనే ఉంది. అయితే, వ్యవస్థలో ఉన్న కొందరు మిల్లర్ల అక్రమాలను అడ్డం పెట్టుకుని, క్షేత్రస్థాయి అధికారులు నిబంధనల పేరిట నిజాయితీ గల మిల్లర్లను కూడా వేధించి డబ్బులు లాగడానికి ప్రయత్నిస్తుండటమే ఇక్కడ అసలైన సంక్షోభానికి కారణం.



### గ్రీవెన్స్ సెల్ అవసరం

జిల్లా స్థాయి అధికారుల వేధింపుల నుండి నిజాయితీ గల రైస్ మిల్లర్లను రక్షించడానికి మరి యు పౌరసరఫరాల శాఖలో జవాబుదారీతనం పెంచడానికి ఒక స్వతంత్ర మరియు శక్తివంతమైన గ్రీవెన్స్ సెల్ విధానం అత్యంత ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న వ్యవస్థలో లోపాల వల్ల మిల్లర్లు తమ బాధలను చెప్పుకోవడానికి సరైన వేదిక లేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ప్రస్తు తం మిల్లర్లు ఫిర్యాదు చేయాలంటే పౌరసరఫరాల శాఖ కమిషనర్‌కో లేదా మంత్రికో వినతిపత్రాలు ఇచ్చుకోవాలి. దీనివల్ల క్షేత్రస్థాయి అధికారులపై తక్షణ చర్యలు ఉండటం లేదు. గ్రీవెన్స్ సెల్‌పౌరసరఫరాల శాఖ పరిధిలో కాకుండా, ఒక రిటైర్డ్ జడ్జి లేదా సీనియర్ ఐఏఎస్ అధికారి నేతఅత్వంలో ఐటీ మరియు విజిలెన్స్ నిపుణులతో కూడిన స్వతంత్ర విభాగంగా ఉండాలి. వేధింపులకు గురవుతున్న మిల్లర్లు తమ పేర్లను బయటపెట్టకుండా, రహస్యంగా అధికారుల లంచాల డిమాండ్లు, ఆడియో లేదా వీడియో సాక్ష్యాలను అప్‌లోడ్ చేసేలా ఆన్‌లైన్ పోర్టల్ ఉండాలి. పేరు బయటకు వస్తే అధికారులు మిల్లు కోడ్ బ్లాక్ చేస్తారనే భయం దీనివల్ల తొలగిపోతుంది. అధికారులు లంచాల కోసం వాడుకునే ప్రధాన ఆయుధం 'ఆకస్మిక తనిఖీ'. ఈ తనిఖీలు నిర్వహించడానికి కొన్ని నిబంధనలు అమలు చేయాలి. జిల్లా స్థాయి అధికారులు ఏ మిల్లుపైనైనా భౌతిక తనిఖీలు చేపట్టాలంటే గ్రీవెన్స్ సెల్ లేదా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారి నుండి ముందస్తు డిజిటల్ పర్మిషన్ తీసుకోవాలి. తనిఖీకి గల బలమైన కారణాలను రికార్డు చేయాలి. అధికారులు తనిఖీలకు వెళ్లినప్పుడు వారి దుస్తులకు బాడీ కెమెరాలు ఉండాలి. తనిఖీ ప్రక్రియ మొత్తం లైవ్ స్ట్రీమింగ్ లేదారికార్డింగ్ అవ్వాలి. దీనివల్ల మిల్లర్లను ల్యాడ్జీలకు పిలిపించుకుని వేధించడం, బెదిరించడం వంటి చర్యలకు బ్రేక్ పడుతుంది. మిల్లర్ల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును 48 నుండి 72 గంటల్లోగా పరిశీలించి ప్రాథమిక నివేదిక ఇవ్వాలి. ఒకవేళ అధికారి కావాలనే తప్పుడు తనిఖీ నివేదిక ఇచ్చిమిల్లర్‌ను ఆర్థికంగా నష్టపరిచినట్లు గ్రీవెన్స్ సెల్ విచారణలో తేలితే, ఆ నష్టపరిహారాన్ని సదరు అధికారి జీతం నుంచే రికవరీ చేసి మిల్లర్‌కు చెల్లించే చట్టపరమైన అధికారం ఈ సెల్‌కు ఉండాలి. ఒక మిల్లర్ అధికారిపై గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసినప్పుడు, సదరు అధికారి కక్షగట్టి మిల్లు పై ఇతర రూపాల్లో (ఉదాహరణకు విద్యుత్ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి ద్వారా) దాడులు చేయించే ప్రమాదం ఉంది. ఫిర్యాదు చేసిన మిల్లర్లకు గ్రీవెన్స్ సెల్ ప్రత్యేక "ప్రొటెక్షన్ స్టేట స్" కల్పించాలి. విచారణ ముగిసే వరకు సదరు మిల్లుపై ఎలాంటి దాడులు లేదా తనిఖీలు జరగ కుండా స్టే ఇచ్చే అధికారం ఉండాలి. ప్రతి జిల్లా అధికారి ఏ రోజు ఏ మిల్లును సందర్శించారు? అక్కడ ఏం తనిఖీ చేశారు? అనే వివరాలను గ్రీవెన్స్ పోర్టల్‌లోని డిజిటల్ లాగ్ బుక్‌లో నమోదు చేయాలి. ఏ అధికారి అయినా ఒకే మిల్లును పదే పదే లక్ష్యంగా చేసుకుంటే సిస్టమ్ ఆటోమేటిక్‌గా 'రెడ్ అలర్ట్' జారీ చేసి ఉన్నతాధికారులను అప్రమత్తం చేస్తుంది. కరీంనగర్ జిల్లాలో జరిగిన ఆత్మహత్య వంటి దారుణాలు పునరావఅతం కాకూడదంటే కేవలం చట్టాలు సరిపోవు. వ్యాపారులకు ధైర్యాన్ని ఇచ్చే, అధికారుల్లో వణుకు పుట్టించే ఇలాంటి ఒక పారదర్శక గ్రీవెన్స్ సెల్ వ్యవస్థను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.



### నిజాయతీ అధికార్ల పరిస్థితి దయనీయం

పౌరసరఫరాల శాఖలో నెలకొన్న ఈ వ్యవస్థీకఅత అవినీతి మధ్య నిజాయతీ గల అధికారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మరియు ఒంటరిపోరాటంగా మారింది. లంచాల గొలుసుకట్టు వ్యవస్థలో భాగం కాకుండా, నిబంధనల ప్రకారం నడుచుకోవాలనుకునే అధికారులు అంతర్గతంగామరియు బహిరంగంగా తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అవినీతి నెట్‌వర్క్‌కు లొంగని అధికారులకు ఇచ్చే మొదటి శిక్ష 'బదిలీ'. ఎక్కువ వసూళ్లు జరిగే లూక్రేటివ్? జిల్లాల నుండి వీరినితక్షణమే బదిలీ చేసి, లూప్-లైన్ పోస్టింగులకు లేదా ఎలాంటి ప్రాధాన్యత లేని విభాగాలకు పంపుతారు. ఏటా మూడు నాలుగు సార్లు బదిలీలు చేయడం ద్వారా వారిని మానసికంగా కుంగదీ సే ప్రయత్నం జరుగుతుంది. అవినీతి అధికారులు ఒక ముఠాగా ఏర్పడతారు. కానీ నిజాయితీ గల అధికారి ఒంటరి అవుతారు. కింది స్థాయి సిబ్బంది (నాయబ్ తహసీల్దార్లు, క్లర్కులు, ఆర్‌ఐ లు) అవినీతి అధికారుల కనుసన్నల్లో పనిచేస్తూ, నిజాయితీ గల అధికారికి ఫైళ్ల కదలికలో గానీ, తనిఖీల్లో గానీ సహకరించరు. శాఖలోని ముఖ్యమైన సమాచారాన్ని వీరికి తెలియకుండా దాచ డం, క్షేత్రస్థాయి నివేదికలను తారుమారు చేయడం ద్వారా వారిని అసమర్థులుగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతుంది. అవినీతి కేవలం జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోని కొందరుఉన్నతాధికారుల వరకు విస్తరించి ఉండటం వల్ల, కింది స్థాయి నిజాయితీ అధికారిపై పైనుండి ఒత్తిడి వస్తుంది. సీఎంఆర్ సేకరణ లక్ష్యాలు సకాలంలో పూర్తి కాలేదనే సాకుతో నిజాయితీ గల అధికారులకు మెమోలు జారీ చేయడం, వారి పనితీరును వార్షిక నివేదికల్లో తక్కువ చేసి రాయడం వంటి చర్యలకు పాల్పడతారు. నిజాయితీ గల అధికారులు అక్రమాలకు పాల్పడే పెద్ద మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని చూస్తే, సదరు మిల్లర్లు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తారు. మంత్రులు లేదా అధికార పార్టీ ఎమ్మెల్యేల ద్వారా సదరు అధికారికి ఫోన్ చేయించి, "కేసు నమోదు చేయవద్దు, సీజ్ చేయవద్దు" అని ఒత్తిడి తెస్తారు. వినకపోతే ప్రభుత్వ పెద్దలకు తప్పుడు కంప్లైంట్లు ఇచ్చి సదరు అధికారిపై విచారణలు వేయిస్తారు. నిజాయితీ పరుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయడానికి అవినీతి ముఠాలు ఉపయోగించే చివరి ఆయుధం 'తప్పుడు కేసులు'. తాము లంచాలు ఇవ్వడం లేదు కాబట్టే ఈ అధికారి తమను వేధిస్తున్నాడంటూ అక్రమ మిల్లర్లతోనే సదరు నిజాయితీ అధికారిపై ఏసీబీ కోర్టుల్లోనో లేదా ప్రభుత్వానికో తప్పుడు లంచం ఆరోపణలతో పిటిషన్లు వేయిస్తారు. నిజాయితీగా ఉంటూనే తమపై పడిన నిందలను నిరూపించుకోవడానికి కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుంది. నిజం చెప్పాలంటే ఈ వ్యవస్థలో నిజాయితీగా ఉండటం అనేది ఒక పెద్ద శాపంగా మారింది. అవినీతి మిల్లర్లు, అవినీతి అధికారులు, మరియు రాజకీయ నాయకుల అపవిత్ర బంధం మధ్య నలిగిపోతూ, చాలా మంది నిజాయితీ గల అధికారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. కొందరు తమను తాము కాపాడుకోవడానికి స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్‌ఎస్) వైపు మొగ్గు చూపుతుండగా, మరికొందరు వ్యవస్థతో పోరాడలేక మౌనంగా ఉండిపోతున్నారు.



### ఎఫ్‌సీఐకి దొడ్డు గ్రేడ్-ఎ బియ్యం!

తెలంగాణ పౌరసరఫరాల శాఖలో కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరా ప్రక్రియలో సన్నరకం బియ్యానికి బదులు దొడ్డురకం గ్రేడ్‌ఏ బియ్యాన్ని ఎఫ్‌సీఐ కి పంపడం వెనుక ఒక పెద్ద దారిమళ్లింపుమరియు వ్యవస్థీకఅత నెట్‌వర్క్ పనిచేస్తుంది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇటీవల సీఐడీ నమోదు చేసిన కేసులు, అరెస్టులను పరిశీలిస్తే ఈ నెట్‌వర్క్ ఏవిధంగా పనిచేస్తున్నదీ అర్థమవుతుంది. ప్రభుత్వం రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇచ్చి సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సన్న బియ్యం ఇవ్వాలని రైస్ మిల్లర్లకు కేటాయిస్తుంది. సన్నరకం ధాన్యానికి బహిరంగ మార్కెట్ లో చాలా ఎక్కువ డిమాండ్ ఉంటుంది. అందువల్ల కొందరు మిల్లర్లు ప్రభుత్వం తమకు ఇచ్చిన సన్న వడ్లను మిల్లింగ్ చేయకుండా, వాటిని ప్రైవేట్ వ్యాపారులకు లేదా మార్కెట్లోకి అధిక ధరలకు అక్రమంగా అమ్ముకుంటారు. సన్న ధాన్యాన్నిఓపెన్ మార్కెట్లో అమ్మేసిన తర్వాత, ప్రభుత్వం నిర్దేశించిన కోటా (సీఎంఆర్) ను ఎఫ్‌సీఐకి అప్పగించాలి. ఇందుకోసం మిల్లర్లు తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంటా రు. పొరుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక లేదా ఒడిశా వంటి ప్రాంతాల) నుండి లే దా రేషన్ బియ్యం రీసైక్లింగ్ ద్వారా లభించే అత్యంత చౌకైన దొడ్డురకం గ్రేడ్-ఏ బియ్యాన్ని క్వింటాళ్ల చొప్పున తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు. పౌరసరఫరాల శాఖకు చెందిన ఆన్‌లైన్ ప్రొ క్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓపీఎంఎస్) లో రికార్డులను సక్రమంగా చూపించడానికి అధికారుల సహకారం తీసుకుంటారు. పేపర్లపై తాము సన్న వడ్లనే మిల్లింగ్ చేసినట్లు రికార్డులు సఅష్టిస్తారు. ప్రభుత్వం సన్న రకానికి ఇచ్చే అధిక మిల్లింగ్ చార్జీలు, ఇన్సెంటివ్‌లు మరియు బోనస్‌లను కూడా క్లెయిమ్ చేసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం (ఎఫ్‌సీఐ) నిబంధనల ప్రకారం గ్రేడ్-ఏ బియ్యం పొడవు, వెడల్పు కొలతలపై స్పష్టత ఉంటుంది. ఎఫ్‌సీఐ గోడౌన్లలో ల్యాబ్ పరీక్షల సమ యంలో పట్టుబడకుండా ఉండేందుకు మిల్లర్లు కొన్ని పద్ధతులు పాటిస్తారు. దొడ్డు బియ్యాన్నే మిల్లులలో హై-పాలిషింగ్ చేయడం ద్వారా అవి చూడటానికి తెల్లగా, కొత్త బియ్యంలా మెరుస్తూ ఉండేలా చేస్తారు. కొన్ని సందర్భాల్లో సన్న బియ్యం తవుడు లేదా బ్రోకెన్ రైస్ (నూకలు) కలిపి మేనేజ్ చేస్తారు. నిల్వలు పేరుకుపోయాయని లేదా కేంద్ర లక్ష్యాలు పూర్తి కాలేదనే సాకు చూపి స్తూ, గ్రేడ్-ఏ బియ్యాన్ని కామన్ రకంగా మార్చి ఎఫ్‌సీఐకి పంపేందుకు కొందరు జిల్లా స్థాయి అధికారుల ద్వారా అనుమతులు పొందుతారు. మిల్లుల నుండి లోడ్లు ఎఫ్‌సీఐ గోడౌన్లకు వెళ్ళేట పుడు సివిల్ సప్లైస్ క్వాలిటీ కంట్రోల్ (క్యూసీ) అధికారులు నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చే యాలి. కానీ ముందుగానే కుదిరిన లంచాల ఒప్పందాల (మామూళ్ల దందా) వల్ల, అధికారులు ఆ నాసిరకం దొడ్డు బియ్యం లోడ్లను కూడా "సన్నరకం బియ్యమే" అని ధృవీకరిస్తూ తప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ఇటీవల సీఐడీ నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 మిల్లులపై జరిపిన ప్రాథమిక విచారణలోనే వేలాది మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని సన్న రకంగా మార్చి పంపినట్లు తేలింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఇటీవల అక్టోబర్ 2026లో తెలంగాణ నేర పరిశోధన విభాగం (సీఐడీ) జరిపిన మెరుపు దాడులు మరియు ప్రాథమిక విచారణల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ధాన్యాన్ని రీసైక్లింగ్ చే స్తూ, పక్కదారి పట్టించిన వ్యవహారంలో ఖజానాకు సుమారు రూ. 96 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేసింది. ఈ కుంభకోణానికి సంబంధించి ఇప్పటికే నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లో దాదాపు 16 మంది అక్రమ రైస్ మిల్లర్లను అధికారులు అరెస్ట్ చేశారు. నిజామా బాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులు సన్నరకం సీఎంఆర్ కోటా కింద 3,385 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని సరఫరా చేశాయి. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రైతులకు ప్రత్యేకంగా ఇచ్చే బోనస్ నిధులను, మిల్లర్లు తప్పుడు రికార్డులతో క్లెయిమ్ చేసుకోవడం వల్ల కేవలం ఈ కొద్దిపాటి సరఫరా పైనే రూ. 1.69 కోట్ల బోనస్ నిధుల నష్టం జరిగింది. సీఐడీ దర్యాప్తు ప్రకారం, మిల్లింగ్ కోసం కేటాయించిన మరో 45,414 మెట్రిక్ టన్నుల ధాన్యం విచారణ పరిధిలో ఉంది. ఈ ధాన్యానికి సంబంధించిన బోనస్ పరంగా ప్రభుత్వ ఖజానాపై దాదాపు ?242 కోట్ల అదనపు ఆర్థిక భారం పడే ప్రమాదం ఏర్పడింది. అయితే పౌరసరఫరాల శాఖ సకాలంలో స్పందించి తదుపరి సరఫరాలను నిలిపివేయడంతో ఈ నష్టం తాత్కాలికంగా ఆగిందని సీఐడీ పేర్కొంది. లంచాలు తీసుకునే కొందరు జిల్లా స్థాయి అధికారుల అండతో జరుగుతున్న ఈ "సన్నరకం – దొడ్డురకం" మార్పిడి స్కామ్ వల్ల, ఒకవైపు నిజాయితీ గల మిల్లర్లు వేధింపులకు గురవుతుండగా, మరోవైపు ప్రభుత్వ ఖజానా వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నష్టపోతోంది.



### ప్రభుత్వ రికవరీ చర్యలు

సన్నరకం ధాన్యం దారిమళ్లింపు మరియు సీఎంఆర్ కుంభకోణం వెలుగుచూసిన తర్వాత, తెలంగాణ ప్రభుత్వం మరియు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు అక్రమార్కులపై కఠినమైన చట్టపరమైన, ఆర్థికపరమైన చర్యలకు ఉపక్రమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన సీఐడీ , విజిలెన్స్ బఅందాలు క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ప్రభుత్వ నిధులను మరియు ధాన్యాన్ని పక్కదారి పట్టించిన మిల్లర్ల నుండి నష్టాన్ని భర్తీ చేయడానికి రెవెన్యూ రికవరీ (ఆర్‌ఆర్) చట్టం కింద చర్యలు ప్రారంభించారు. అక్రమాలకు పాల్పడినట్లు తేలిన 16 మిల్లులతో పాటు (ఉదాహరణకు రూ. 19.59 కోట్ల విలువైన 8,755 మెట్రిక్ టన్నుల ధాన్యం మాయం చేసిన శ్రీ లక్ష్మీనారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ వంటివి) నిబంధనలు ఉల్లంఘించిన మరికొన్ని మిల్లులను అధికారులు సీజ్ చేశారు. నిందితులైన మిల్లర్ల వ్యక్తిగత, వ్యాపార బ్యాంక్ ఖాతాలను తక్షణమే స్తంభించేలా ఆదేశాలు జారీ చేశారు, తద్వారా వారు నగదును విదేశాలకు లేదా ఇతర ఖాతాలకు మళ్లించకుండా అడ్డుకట్ట వేశారు.్న నష్టం రికవరీ కోసం సదరుమిల్లర్ల స్థిరాస్తులను (భూములు, భవనాలు) జప్తు చేసే ప్రక్రియను రెవెన్యూ అధికారుల సమన్వయంతో ప్రారంభించారు. కేవలం బియ్యాన్ని రికవరీ చేయడమే కాకుండా, ప్రభుత్వానికి కలిగించిన నష్టానికి గాను భారీగా జరిమానాలు విధిస్తున్నారు. పక్కదారి పట్టిన ప్రతి క్వింటాల్ సన్న ధాన్యానికి గాను ప్రస్తుత మార్కెట్ ధరతో పాటు, దానికి అదనంగా 25% నుండి 100% వరకు పెనాల్టీ కలిపి మిల్లర్ల నుండి వసూలు చేయాలని నిర్ణయించారు. అక్రమంగా క్లెయిమ్ చేసిన రూ. 1.69 కోట్ల బోనస్ నిధులను రికవరీ చేయడంతో పాటు, సదరు మిల్లులకు ప్రభుత్వం నుండి రావాల్సిన పాత మిల్లింగ్ ఛార్జీల బకాయిలను పూర్తిగా నిలిపివేశారు. నిందితులుగా తేలిన మిల్లుల 'ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్' కోడ్‌లను శాశ్వతంగా బ్లాక్ చేశారు. దీనివల్ల భవిష్యత్తులో వా రు ప్రభుత్వానికి సంబంధించిన ఎలాంటి ధాన్యం సేకరణ లేదా మిల్లింగ్ టెండర్లలో పాల్గొనడానికి వీలుండదు. పౌరసరఫరాల శాఖ మరియు మార్కెటింగ్ శాఖల ద్వారా సదరు మిల్లులకు ఇచ్చిన వ్యాపార లైసెన్సులను రద్దు చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. సీఐడీ ఇప్పటికే నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లో 3 ప్రధాన క్రిమినల్ కేసులు నమోదు చేసి 14 నుండి 16 మంది మిల్లర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించింది. వీరిపై ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయడం, తప్పుడు రికార్డుల సృష్టి, మరియు నేరపూరిత కుట్ర వంటి కఠినమైన సెక్షన్ల కింద కేసులు పెట్టారు.



### సహకరించిన అధికార్లపై చర్యలు

తనిఖీల పేరిట వచ్చి మిల్లర్ల వద్ద ల్యాడ్జీలలో బస చేసి, విందులు ఆరగించి అక్రమాలకు సహకరించిన విజిలెన్స్, సివిల్ సప్లైస్ అధికారుల పాత్రపై కూడా సఐడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. త్వరలోనే కొంతమంది జిల్లా స్థాయి పౌరసరఫరా అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ చర్యల ద్వారా ప్రభుత్వం ఒకవైపు అ క్రమాలకు పాల్పడే మిల్లర్లను, వారికి సహకరించే అవినీతి అధికారులను వదిలిపెట్టబోమని స్పష్టం చేస్తోంది. అదే సమయంలో, ఈ ఉక్కుపాదం నిజాయితీగా ఉండే మిల్లర్లకు వేధింపులుగా మారకుండా పారదర్శకమైన డిజిటల్ తనిఖీ విధానాలే శరణ్యం. ఇందులో భాగంగానే ధాన్యం సేకరణ, కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియలో క్షేత్రస్థాయి అధికారుల అవినీతికి అడ్డుకట్ట వేయడానికి మరియు నిజాయితీ గల మిల్లర్లపై వేధింపులను తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫ రాల శాఖలో కీలకమైన డిజిటల్ మరియు సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999